3&4/2014 మార్చ్ - ఏప్రియల్ - 2014

# మాస్టర్ సి.వి.వి.

బి.ఆర్.టి.ఆర్. యోగ సమాచారము

(యోగ మిత్రులకు మాత్రమే)

గౌరవ సంపాదకులు : శ్రీ పి.ఎస్.ఆర్. శర్మ,
ఎడిటోరియల్ గైడ్ : శ్రీ రాజశేఖరుని కృష్ణమూర్తి
ఎడిటర్ : జానపాటి నారాయణ మూర్తి

విషయసూచిక


| | |
|---|---|
| 1. సభ్యులకు విజ్ఞప్తి | 2 |
| 2. ప్రాసెస్ ప్రీ వ్యూ | 3-07 |
| 3. గురు వృత్తి - వేశ్య వృత్తి | 8-12 |
| 4. ఫస్ట్ ఆరిజిన్ | 13-20 |
| 5. శ్రద్ధాంజలి | 20 |
| 6. సింబల్స్ ఎక్స్‌ప్లనేషన్ (వివరణ) | 21-23 |
| 7. పదార్థము యదార్థమా కాదా? | 24-27 |
| డిటో - కంటిన్యూడ్ | 34 |
| 8.పరి ప్రశ్న -ఆహారము | 28-34 |
| 9. మిత్ర వాక్యములు | 35-36 |
| 10. యం.టి.ఎ. లెటర్స్ తెలుగులో | 37-48 |
| 11. మా గురుదేవులు -మాస్టర్ జె.కె.యం. | 49-54 |
| 12. గ్రంధ పరిచయం | 55-59 |
| 13. ప్రత్యేక సాధన దినములు | 60 |


## భ్రుక్త రహిత తారక రాజ యోగ సమాచార ద్వైమాస పత్రిక

12-118, జానపాడు రోడ్డు, పిడుగురాళ్ళ యోగా స్కూలు,
**పిడుగురాళ్ళ - 522 413**, గుంటూరు జిల్లా. ఆం.ప్ర.
ఫోన్: 08649-252367, సెల్: 09849522671



## సభ్యులకు విజ్ఞప్తి

2014వ సం॥నకు సభ్యత్వ రుసుము - రూ.150/-

జీవిత సభ్యత్వ రుసుము - రూ.1500/-

1సం॥ లేక 2 సం॥ లకు సభ్యత్వమును పొందగోరువారు పోస్టల్ యం.ఓ. ద్వారా పంపుచూ వారి చిరునామా తప్పనిసరిగ వ్రాయవలసినది. ఆన్‌లైన్ లో జమ చేయువారు

**SBH A/C No:62203042790, J.Narayana Murthy**

**IFSC code No: SBHY0020815**

**లో జమచేసి మాకు వారి అడ్రసు తెలియ చేయవలసినది. లేనిచో ఎవరు జమచేసినది గమనించుట కష్టము.**

**ఎడిటర్**
**జె.నారాయణమూర్తి**

అడ్రస్ :
**J. Narayana Murthy, Cell: 98495 22671,**
**12-118, Janapadu Road, Piduguralla - 522 413,**
**Guntur Dist., A.P.**

మీకు నిరంతరాయముగ పత్రిక పంపబడుచున్నది. సభ్యత్వ రుసుము పంపనివారికి కూడా ఇప్పటివరకు పత్రిక పంపబడుచున్నది. మీ అడ్రస్ వద్ద 2013 అని ఉన్న మీరు రెన్యువల్ చేయనట్లే. సభ్యులు కాదలచినవారు దయచేసి సభ్యత్వ రుసుమును పంపి పత్రిక మనుగడకు సహకరించవలసినది.

సభ్యులందరు వారి పేరు, అడ్రస్ మార్పు, వారి సెల్ నెంబర్లను 9849522671 కు SMS చేయవలసినది. పత్రిక పోస్ట్ చేసిన మీకు వెంటనే తెలియపరచుటకు వీలు కలుగును. గమనించవలసినది. E-mail అడ్రసు ఉన్నవారు వారి mail అడ్రసును తెలిపిన వారికి E-mail ద్వారా కూడా మన పత్రిక ను పంపగలము.

# ప్రాసెస్ ప్రీ వ్యూ
# మెరిడియన్ ఎడ్జస్ట్‌మెంట్

గత సంచిక తరువాయి . . . .

**16.Highest wonders activity friezed.**

**Howls the model highest friezed.**

**model = a person or thing closely resembling another**

=అన్ని విధములుగా చాల వరకు పోలికగా నుండు ప్రతిరూపము. అనగా మన సిస్టమ్ లో 100 లెవెల్స్ కలవు. వాటిలో రూప అరూప స్థితుల అంశలు కలవు. ఇవి అన్నియును మలిన బేధములతో కొద్దీ గొప్ప పరిమాణ తేడాలతో ప్రతి రూపములుగా ఉండును. వీటిని మోడెల్స్ అంటారు.

**wonder = extra ordinary**

=అద్భుతము. అసాధారణ స్థితి.

ఒక ధాతువుకు ఒక స్వభావము ఉంటుంది. రెండుగాని అంతకంటె ఎక్కువ ధాతువులు కలిసినప్పుడు వాటి మూల స్వభావలక్షణములకంటే భిన్నముగ ఉండే లక్షణములు కలిగిన వేరొక పదార్థము ఏర్పడుట అద్భుతము. అనగా హైడ్రోజన్, ఆక్సిజన్ అనే ధాతువులు(మూలకములు) వాటి సహజ లక్షణములను కోల్పోయి వాటి కలయిక ద్వారా నీరు అనే వేరొక పదార్థము ఉద్భవించుట, దానికి దాని మూల ధాతువుల లక్షణముల కంటే భిన్నముగ వేరొక లక్షణము ఉండుట ఆశ్చర్యము. ఇదే విధముగ కాస్మిక్ ఫీల్డ్‌లో ఉన్న అన్ని అస్థిత్వములు అనేక మూల ధాతువుల కలయికయే అని మన యోగము చెప్పుచున్నది. అందువలననే ఈ విశ్వములోని ప్రతి అస్థిత్వము అనేక అద్భుతములను కలిగి ఉన్నది. ఈ కలయిక లోని మార్పుల ద్వారా ప్రతి అస్థిత్వము అనేక అద్భుతములను పొందుట, జరుగును. ఈ విశ్వములో గల మానవుని లోగల అనేక లెవెల్స్‌లోని అనేక ప్రతి రూపములు అనేక విధములుగ అద్భుతములను పొంది పుచ్చుకొనుచున్నది. అనగా మన సిస్టమ్ లోని అన్ని



స్థితులు అద్భుతముల మయమే.

activity = చురుకుదనము, చైతన్యము

Howls =దూరముగ వినపడునట్లు కూయుట

**friezed** : స్తంభము పైభాగమున చిత్ర భాగమును వేయుట

**Highest wonders activity friezed.**

=అద్భుతములు జరుగుటకు అవసరమైన చురుకుదనమును, చైతన్యమును, వేగమును ఒక ఇండివిడ్యువల్ సిస్టమ్ లోని హయ్యస్ట్ (అత్యున్నత స్థానము) దాని అగ్రభాగమున చిత్ర రూపముగ అది నిక్షేపణ చేయును. అనగా హయ్యస్ట్ యొక్క మొదలు ఎటరనల్ లెవెల్ లో ఉంటుంది. దాని అగ్రభాగము అనగా డీప్ లెవల్ అనగా స్థూలములోని కుండలిని అని అర్థము. అనగా మన సిస్టమ్ లో గల అద్భుతములు, వాటిని నిర్వర్తించగల సామర్థ్యము కుండలినిలో దృశ్యములుగ చేయబడి ఉన్నవని ఈ నామము ద్వారా తెలియుచున్నది.

**Howls the model highest friezed.**

=మన సిస్టమ్‌లో అంశలుగ గల ప్రతి రూపములు దూరముగ వినబడునట్లు చేయు శబ్దములు, కూతలు, ఇన్నర్ వాయిస్‌లు మొదలగు భావ ప్రకటనలను సిస్టమ్ లోని హయ్యస్ట్ (అత్యున్నత స్థానము) దాని అగ్రభాగమున భావ ప్రకంపనలుగ లేక చిత్తరువులుగ అది నిక్షేపణ చేయును. అనగా మన లోపలి అంశలు చేయు భావ ప్రకటనలు కుండలిని లో చిత్ర రూపములుగ ఉన్నవని అర్థమగుచున్నది. మన సిస్టమ్ లొని అనేక మోడెల్స్ కొన్ని కుండలినికి అతి సమీపమున, కొన్ని చాల దూరమున కలవు. స్థూల సిస్టమ్ లో 10 అంశలు ఉన్నవి. ఇవి అన్నియు యాస్ట్రల్ సిస్టమ్ ప్రభావముతో ప్రభావితమై ఉండును. వీటి భావముల ప్రకారము మన స్థూలము కాస్మిక్ ఫీల్డ్ లో పనిచేయును. వీటికి గల భావముల కనుగుణముగనే తన రాశీ చక్రమును తాను తయారు చేసుకొనును అని తెలియుచున్నది.

**17. Wonders blazing sun the friezed**

**Brighten Moon blazes friezed.**

**Wonders blazing sun = sun blazing Wonders**

**sun blazing** = సూర్యుని ప్రకాశము= సూర్యుని వెలుగులు లేక కిరణములు అనగా అనేక ఇండివిడ్యువల్ అంశల కలయికలతో ఏర్పడినవి.= సూర్య ఆవరణలో అనేక అంశలు కిరణములుగ నున్నవి. అవి అక్కడ ప్రకాశించు చున్నవి. జీవమును పొందు 'ధాతు కణములు' సూర్యావరణలోని తమ సొంత ధాతువులను తనలో ఇముడ్చుకొనుచు, తన తనమును పెంపొందించు కొనును. ఆ ప్రక్రియలో తన సొంత ధాతువులతో మిళితమై ఉన్న అనేక కిరణములను తనలోనికి గ్రహించుటయేగాక, అక్కడ ఉన్న హీట్ ను గ్రహించును. ఇవి అన్నియు సూర్యావరణలోని అద్భుత సముదాయమే. ఇవి అన్నియు (ది ఫ్రీజ్డ్) ఇంతకు ముందు చెప్పిన విధముగ సూర్య నాడి భాగములో చిత్తరువులుగ ఏర్పడినవి.

**Brighten Moon blazes friezed** = సూర్యకిరణములు చంద్రుని మీద పడి అక్కడ చల్లదనమును గ్రహించి చల్లని వెలుగులుగ చంద్రావరణ నుండి ప్రసరించుచున్నవి. ఈ ఆవరణ నుండి ఇండివిడ్యువల్ సోర్స్ ప్రయాణించుచూ అక్కడి కిరణములను గ్రహించును. ఇవి అన్నియు పై విధముగనే చంద్రనాడి భాగమున చిత్తరువులుగ ఏర్పడినవి. ఈ సూర్య చంద్ర నాడులనే ఇడ పింగళ నాడులు అంటారు.

**18.Mercury majors Maintage friezed.**

**Maintage meet dust millions friezed.**

**majors : to chanel or concentrate in a perticular direction**

=ప్రత్యేక కోణములో ఒక వైపునకు మరలుట కొరకు కేంద్రీకరించుట.

**Maintage : main + tage =**

**main = having more influence than others**= ఇతరములకంటే ప్రత్యేక ప్రాబల్యత కలిగినవి

**tage: put a tag to recognise** =వాటిని గుర్తించుటకు జండా లాంటి దానిని కట్టుట

**Maintage : main + tage** = ఇతరములకంటే ప్రత్యేక ప్రాబల్యత కలిగిన వాటిని గుర్తించి వాటికి జండాలు కట్టుట

**Mercury majors Maintage friezed.** = ఆ ఇండివిడ్యువల్ సోర్స్ మెర్క్యురీ (బుధ గ్రహ) ఆవరణలో ఇతరముల కంటే ప్రత్యేక ప్రాబల్యత కలిగిన



ధాతు సమ్మేళన స్థితులను గుర్తించి వాటికి జండాలు కట్టి వాటిని ప్రత్యేక కోణములో ఒక వైపునకు మరలునట్లుగా కేంద్రీకరించి ఇంతకు ముందు చెప్పినట్లుగ బుధ గ్రహము వాటిని రూపనిర్మాణ క్రమములో చిత్తరువులుగ ఏర్పరచినది.

**Maintage meet dust millions friezed.** = పై విధానములో ప్రత్యేకత గలవి మిలియన్స్ గా గల దుమ్ము రేణువుల కూడలి. ఆ దుమ్ము రేణువుల చేరి మొత్తము కలిసి చిత్తరువులుగా ఏర్పడినవి. ఇలాంటి దుమ్ము ధూళి తో గల స్థితి మన మెరిడియన్ లెవెల్స్ లో ఒక లెవెల్ గా మనము గుర్తించాలి. ఇలాంటి లెవెల్ పైన మన దృష్టి కేంద్రీకరించుట వలన ఆ దుమ్ము ధూళి మొదలగునవి మన క్రింది లెవెల్స్ దాకా వచ్చినందున ఆ పైలెవెల్ ప్రక్షాళన యగును. ఈ విషయమును మనము ఈ నామము ద్వారా గ్రహించ వలసి ఉన్నది.

## 19.Factory wonders fan torque friezed.

## Fan torque methods manufacture friezed.

**Factory = Factor + y (-ee)=Factoree =**

**Factor= an element in the compound** =మాంగీ ఫీల్డ్ లోని ఒక జీవావరణ అయిన ఒక ధాతు మిశ్రమము యొక్క గుంపు లోని ముఖ్య ధాతువు అనగా ఒక జీవావరణలోని ఇండివిడ్యువల్ ధాతువు

**-ee = the thing that personified**

**Factoree** = ఒక రూపమును తీసుకొను జీవావరణలోని ఇండివిడ్యువల్ ధాతువు

**fan = blowinng apparatus or rotating apparatus**

**torque= tangential force causing or tending to cause rotation**

**fan torque** = తనచుట్టూ తాను తిరుగు ఆవరణ ను ఆవిధముగ త్రిప్పు టకు దానిని టాన్జెన్షియల్‌గా (స్పర్శిస్తూ) త్రిప్పు ఫోర్స్.

ఒక రూపమును తీసుకొనబోవు జీవావరణలోని ఇండివిడ్యువల్ ధాతువు అనగా ఒక జీవావరణ లో అనేక ధాతు సముదాయము ఉండును. అందులో ఒక ముఖ్య ధాతువు యొక్క సముదాయము మొత్తము మెర్క్యురీ మాదిరిగా ఒక చోటికి చేరి సాంద్రీకృతమై మిగిలిన వాటితో దాని బాహ్య అనుసంధానములుగా ఒక కాంపౌండ్ ( మిశ్రమముగా లేక సంయుక్తముగ) గా ఉండును. ఇవి అన్నియును

ఈథరిక్ ఫీల్డ్‌లో కెమికల్ బాండ్ లాగా ఏర్పడి ఒక మాలిక్యూల్‌గా ఉండును. దీని కేంద్రమున ఇండివిడ్యువల్ ధాతువు ఉండును. ఇది సూర్య కుటుంబములోని సూర్యుని మాదిరిగా తన నుండి వేరుపడి తన అధీనములో తిరుగాడు ఉప గ్రహముల లాంటి వాటిని వాటి చుట్టూ అవి తిరుగుచూ కేంద్రమున నున్న ఇండివిడ్యువల్ చుట్టూ తిరుగునట్లుగ ఆ ఇండివిడ్యువల్ యొక్క మాగ్నెటిక్ ఫోర్స్ పని చేయును.

**Factory wonders fan torque friezed.**

ఒక రూపమును తీసుకొను జీవావరణలోని ఇండివిడ్యువల్ ధాతువు (ఫాక్టరీ) చుట్టూ తిరుగు చున్న శాఖ ఉప శాఖలలో ఉన్న అద్భుత సముదాయము (ఇతర ధాతువులతో గల మిశ్రమ పదార్థము)ను ఆ శాఖను స్పర్శించుచూ దానిని తన చుట్టూ తాను తిరుగునట్లుగ చేయుచూ, దాని ఉపరి భాగమున చిత్తరువులుగా ఏర్పాటు చేయును. ఈ విధముగ ఏర్పాటయిన అద్భుతముల తాలూకు చిత్తరువులు ఆ రూప స్థితులలో ఘనీభవించి ఆ రూప స్థితి నుండి బయటకు నెట్టి వేయవలసి ఉండును. వీటిని మన ప్రమేయముతో అందిపుచ్చుకొనక వాటిని మన నుండి తరుమ(వెళ్ళగొట్ట) వలననే భావన మనకు ఉన్నఎడల ఆ భావము కార్యరూపము దాల్చి మననుండి తొలగించబడును. ఇదియే ప్రక్షాళనా మార్గము. ఈ నామము చేయునప్పుడు ఇలాంటివి మన నుండి తొలగి పోవలయును అని మనము ధ్యానించ వలసి ఉంటుంది.

**Fan torque methods manufacture friezed.**

పైన చెప్పినట్లుగ మన సిస్టమ్ లోని శాఖల అంశలను త్రిప్పు Fan torque ఫోర్స్ అనేక విధములయిన అద్భుతములను ఉత్పత్తి చేసి ఆ శాఖల ఉపరితలమున చిత్తరువులుగ ఆ తరువాత ఘనీభవ స్థితులుగ ఏర్పరచును.

ఇక్కడ మనము గమనించ వలసిన విషయము ఒకటి ఉన్నది. జీవావరణలోని అద్భుతములను ఆ జీవములోని ఇండివిడ్యువల్ ఘనీభవించునట్లు చేయుచున్నది. జీవావరణకు పైన ఉన్న ఆవరణలోని అద్భుతములను హయ్యస్ట్ ఘనీభవింప చేయు చున్నది. హయ్యస్ట్‌కు జీవమునకు కట్ ఆఫ్ లెవెల్స్ ఉన్నవి. అందువలన హయ్యస్ట్ ఘనీభవించునట్లు చేసినది జీవావరణ వరకు వచ్చుటలేదు. వాటిని కూడా తొలగించిననే మనము యోగ లక్ష్య స్థితికి చేరుదుము. అందులకే ఈ యోగము వల్ల హయ్యస్ట్ నుండి జీవమునకు బ్రిడ్జ్‌ని ఏర్పాటు చేసినది. అందువలననే ఇక్కడ లక్ష్య సిద్ధి జరుగుటకు అవకాశము కలదు.

మిగతా . . . . రాబోవు సంచికలో



# గురు వృత్తి - వేశ్య వృత్తి

(కాంచన అనే ఆమె నాలుగిండ్లలో పని చేసుకొనుచు బ్రతుకుచున్నది. ఆమెకు ఉన్నట్లుండి వైభవము కొట్టవచ్చినట్లుగా ఆమె ఇల్లే మారిపోయింది. అప్పుడు ఉన్న ఊరి చివరి పూరి పాక పోయి ఊరి మధ్యలో విలాసవంతమైన మేడ ఇంట్లో అన్నిరకముల ఎలక్ట్రానిక్ పరికరములు, పనివారు మొదలైన విలాసవంత జీవితము వచ్చినది. ఎంత మందిని వశపరచుకున్నదో, ఎన్ని కాపురములను కూల్చిందో, ఆమె మాత్రము వైభవమును అనుభవించు చున్నది. ఆమె ఈ మధ్యనే వెలయాలు అయి పడుపు వృత్తి అలవరచుకున్నది. ఆమె సామాన్య అనిత్య ఆనందము కొరకు తన మానవ జీవితాన్ని సర్వ నాశనము చేసుకొన్నది. పాపము మూట గట్టుకొనినది. పరలోక సుఖమునకు దూరమయినది. ఆధ్యాత్మిక ఉన్నతి కొరకు తను పొందిన మానవ జీవితమును వృధా చేసుకొనినది.)

భక్తులు ఈశ్వరుని పాద పద్మములు తప్ప మిగిలినవేవియునుకోరరు. రామకృష్ణ పరమ హంస మేనల్లుడు హృదయ్ ఒక సారి వారితో "మామా! నీవు దేవి కడ కొంచము శక్తి కోరుకో. సిద్ధులు కోరుకొమ్ము" అని రామకృష్ణులను ప్రోత్సహించెను. పసిబాలుని స్వభావ మనస్తత్వములు గల ఆయన కాళికాలయములో జపము చేసుకొనుచూ "అమ్మా నీ వద్ద కొంత శక్తిని, సిద్ధులను కోరుకొనమని హృదయుడు నాతో చెప్పు చున్నాడు". అని అనుకొనగనే అమ్మ అసహ్యాకరమైన దృశ్యమును చూపించినది. నల్లంచు చీర కట్టుకొన్న నలభై ఏండ్ల వేశ్య ఆయన ఎదుట వీపు త్రిప్పి కూర్చొని బయటకు పోయినట్లుగ కనబడినది. సిద్ధులు ఈ వేశ్య పురీషముతో సమానమని అమ్మ చూపించినది. ఇలాంటి విషయములను నేర్పుతున్నందుకు హృదయ్ ను వారు మందలించిరి. శ్రీ రామకృష్ణులు నీచ బుద్ధి కలవారే సిద్ధులను కోరుదురు అని అనిరి.

కొంచెము సిద్ధులు కలిగిన వెంటనే వాటిని బహిర్గత పరచుట మొదలగును. వారు బహిర్గతము చేయకున్నను అవి వాటంతట అవే బహిర్గతమై

చుట్టుపక్కల వారిచే గుర్తించబడుట జరుగును. వారి వాక్సిద్ధి వాక్శుద్ధి యే దానిని బహిర్గత పరచును. వారిననుసరించు వారు దానిని గుర్తించి వారి వెంట పడుట జరుగును. పదిమంది గౌరవింతురు. అంత వారికి గురువులము కావలెననెడి కోరిక కలుగును. అంతట శిష్యులు భక్తులు ఎందరో వచ్చి చేరుదురు. గురుదక్షిణ, కానుకలతో ఇంటి నిండ వస్తువులు, సామాగ్రి వచ్చి చేరును. మరి కొందరయితే భావావేశమున తమ ఆస్తులను కూడ సమర్పించుకొందురు. ఇంక వారి మాట పలుకుబడి పెరుగును. దీనితో వారి చుట్టూ భజన పరులు, కోటరీలు ఏర్పడును. వారు ఆడింది ఆట పాడింది పాట లాగ వారి జీవితము జరుగును. ఇది అంతయును వారి గొప్పతనమే అని గురువులు భావించి తమ కంటే గొప్పవారు లేరని తలంచి వారి ఆధ్యాత్మిక ఉన్నతికి గండి కొట్టుకొందురు. భక్తుల, శిష్యుల బలహీనతలను ఆసరా చేసుకొని తమ బలహీనతలను పెంచుకొని పరలోక ప్రాంగణమునుండి త్రోసి వేయబడినను ఇహలోక సుఖములకు బానిసలయి డంబాచారు లగుదురు. ఇది అంతయును గురు వృత్తియే.

(గురు వృత్తికి వేశ్య వృత్తికి ఏమిటి తేడా? పై విషయములను గమనించిన ఏమియును తేడా లేదు. ప్రస్తుతము మనము చూచుచున్న అనేక ఆధ్యాత్మిక కేంద్రములు ఈ కోవ లోనివిగనే గమనించవచ్చును.)

మా గురువుగారు ఇదే విషయమును ఉటంకిస్తూ ఒక కథ చెప్పేవారు. ఒక ఊరిలో ఒక పెద్ద కుటుంబం ఉన్నది. ఆ కుటుంబంలోని ఆడ పిల్లకు వివాహము అయిన కొద్ది రోజులకు భర్త ఆవిడను వదలి ఎటో వెళ్ళి పోయాడు. ఆమె బాధ్యత పుట్టింటివారు చేపట్టి వారికడనే అట్టే పెట్టుకున్నారు. చాలా రోజుల తరువాత వారు ఆ గ్రామమును వదలి ఇంకొక గ్రామమునకు వెళ్ళారు. అక్కడ ఒక రోజు కమండల ధారి, మీస గడ్డములు పెంచుకున్న సన్యాసి బిక్షాటనకు వచ్చి వారి ముంగిట బిక్షాందేహి అని అనుచున్నవానిని చూచి 'మన కామమ్మ మొగుడు' 'మనకామమ్మ మొగుడు' అని వానిని గుర్తించి



లోపలకు తీసుకు పోయి మర్యాదలు చేసి తల స్నానము చేయించి ఇంటిలో అట్టి పెట్టుకొనిరి. అతను భార్యతో సుఖముగ కాపురము చేయుచుండెను. మరల కొన్నాళ్ళ తరువాత అతనిని 'వీడు మనకాముడు మొగుడు కాదు' పొరపాటు పడితిమి అని గమనించి వానిని ఇంటినుండి వెళ్ళ గొట్టు ప్రయత్నము చేసిరి. అప్పుడు అతను 'కామమ్మ మొగుడు, కామమ్మ మొగుడు' అంటిరి కామోసు అనుకున్నాను, కాదు పొమ్మంటే పోతాను నాదేం పోయింది అని బయటకు వెళ్ళాడు. ఈ కథలోని మాదిరిగనే ఇప్పటి గురువుల పనులు ఉన్నవి. మనమే వారిని అందలమెక్కించు చున్నాము.

జీవులకు ఆర్తి (దుఃఖము, రోగము, ఆపదలు) ఉండుట సహజము. ఆ ఆర్తిని సృష్టి కర్త ఏర్పరచినది జీవులను పారమార్ధిక సోపానమును ఎక్కించుటకే అని వారికి గుర్తు చేయ వలసిన బాధ్యత గురువులపై ఉన్నది. వారి ఆర్తి వారి ఆధ్యాత్మిక జీవితములోనికి అడుగు పెట్టునట్లుగ చేయవలయును. వారి ఆర్తియే వారి ఉన్నతికి మార్గ దర్శి . ఆర్తి తోటి వచ్చిన వారిని మొదట భక్తులుగను, సాధకులుగను, ఆ తరువాత శిష్యులుగను చేసి వారి ఆధ్యాత్మిక ఉన్నతికి పాటుపడ వలసిన బాధ్యత గురువులదే. అంతియేకాని వారికి 'ప్రాక్సీ'(వారికి బదులుగా పనిచేయు వ్యక్తి) లుగా తమను వ్యక్త పరచుకొని, ఇతరులను తమ మీద ఆధార పడునట్లుగ చేయుట సమాజ ఉన్నతికి చేటు చేసిన వారి క్రింద లెఖ్ఖే. ప్రతి వారిని స్వతంత్రులుగ తీర్చి దిద్దవలసిన బాధ్యత గురువులదే. స్వతంత్రముగ ఒక పనిని నిర్వర్తించిన దానిలోని తృప్తి పరాధీనతలో ఉండదు. మన యోగము స్వతంత్రులను చేయుట కొరకే వచ్చినది. ఈ యోగ విధానములో కూడా పాత పద్ధతులనే అవలంభించుచూ పరాధీనులుగా చేసి తమ గొప్ప తనమును చాటుకొనవలయుననే కోరికతో చేయుట, ఆర్తి గల వారి నుండి లబ్ధిని పొందునట్లు చేయు విధానము గురు వృత్తి క్రిందకే వచ్చును.

గురువులను ఆశ్రయించు వారు కూడా ఎంతో కొంత గురువులకు

ముట్టచెప్పి తమ కోరికలను నెరవేర్చుకొను ప్రయత్నమే చేయుచున్నారు. ఆధ్యాత్మిక విషయములలో కూడా బార్టర్ సిస్టమ్ గురించియే ఆలోచించు చున్నారు. వీరు 'ఇల్లరికం' లోని ఇల్లరికపుటల్లుడు లాగా 'శిష్యరికం' చేయుచున్నారు. ఎవరికి వారు వారి ఎటర్నల్ స్టోరియాను అభివృద్ధి పరచుకొనవలయుననే ధోరణి కొరవడుచున్నది.

వాడు ఒకందుకు పోస్తున్నాడు, నేనొకందుకు తాగుతున్నాను అన్నట్లుగ ఉన్నది ఈ అబద్ధపు ఆధ్యాత్మిక ప్రపంచము. రామకృష్ణ పరమహంస చెప్పినట్లుగ ఎక్కువ మంది "పాయసం వండి పెడితే తిందాము" అనుకునేవారే గాని ఎట్లా వండాలో తెలుసుకుందామనుకునే వారు తక్కువైపోయారు. దీనికి మన ప్రస్తుత తీరిక లేని జీవన విధానము కొంత కారణ మయినప్పటికీ, స్వార్థపరులయి ఈ విధానమును ప్రోత్సాహ పరచేవారు ఎక్కువయినారు. ఈ సృష్టి క్రమములో ప్రతి వాడిని ఒకే నిర్మాణ సూత్రములతో సృష్టి కర్త నిర్మిస్తున్నాడు. ప్రస్తుత సృష్టి సామూహిక ఎదుగుదలనే ప్రోత్సహించుచున్నది. అందువలన సృష్టి లోని అంతర్భాగము ఏవిధముగ నున్నదో, ఎంత వరకు ఎదిగి ఉన్నదో అంతవరకు ప్రతి మానవునిలో రహస్యముగ అంతర్గతముగ సమానముగనే ఉన్నది. స్వార్థ చింతన, పాప పుణ్యములు, కర్మ బంధములను ప్రక్కన పెట్టిన ప్రతి ఒక్కరిలో అద్భుతములు దాగి ఉన్న విశ్వాంతర్గత పరతత్వము ఒకేవిధముగ నున్నది. వాటిని వెలికి తీసి వాడుకొను సామర్థ్యము కూడా వారిలోనే దాగి ఉన్నది. వాటిని ఎట్లా వెలికి తీయాలో తెలుసుకుంటే సరిపోతుంది. స్వార్థ పరులు ఆ విషయములను దాచిపెట్టి గురువృత్తిని అలవరచు కొనుచున్నారు. వేశ్య వృత్తి లోని స్త్రీ జీవితాంతమున వెనీరియల్ డిసీజెస్‌తో బాధపడినట్లుగనే గురువృత్తి లోని వాడు బాధలను అనుభవించక తప్పదు.

ఆధ్యాత్మిక విధానము వృత్తి కాదు, కారాదు. మనయోగము రాజయోగము. రాజయోగములోని వారు సంసార బాధ్యతలను నిర్వర్తించుచూ యోగమును చేసుకొనవలయును. వారి కుటుంబ పోషణకు ఇది మార్గము



కారాదు. గురువు అనే స్థానము ఒక బాధ్యతాయుత కర్తవ్య స్థితియే కానీ వృత్తికాదు. ఇది జీవనోపాధి కాదు. ఒకరికి గురువుగ ఉండుట కంటే వంద మందికి శిష్యునిగ ఉండుట సులభ విషయము. ఆధ్యాత్మిక సాధన ద్వారా ప్రతి సాధకుడు నిస్వార్థ సేవ చేయగల బ్రాహ్మణుడుగా ఎదగవలయును. ఈ బాధ్యతను నిర్వర్తించ వలసినవారు ఏ కులము వారయినను ముందుగ బ్రహ్మ విద్య ద్వారా బ్రాహ్మణత్వము పొందనివాడు గురువు కాలేడు. నిస్వార్థముగ పుర హితమును కోరు పురోహితుని వలె పర హితమును కోరు మిత్రుడుగ ఎదిగిన వాడే ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ కార్యక్రమమును నిర్వర్తించగలడు. అందువలననే మన సాంప్రదాయమును గురు-శిష్య సాంప్రదాయము కాక మిత్ర సాంద్రాయముగ పరిగణించ మన్నారు. ఈ బాధ్యతలను 'సాని' గా కాక 'మంత్రసాని' గా నిర్వర్తిచవలయును. ఈ బాధ్యత ఎంతో కష్టం అదే సమయములో ఎంతో సులభం.

గురువు ఈ బాధ్యతను సజావుగ నిర్వర్తించుటలో అపరిగ్రాహిగ ఉండవలయును. అతని చుట్టూ ఉన్నవారు కూడా అందులకు సహకరించవలయును. శిష్యులు ఇచ్చు కానుకలకొరకు ఒకసారి ప్రలోభ పడిన పతనము ప్రారంభము అయినట్లే. మనయోగములో మన తప్పులను మన యోగ సాధన సమయమున గుర్తు చేయు బాధ్యత మనలో ఉండి మనలను నడుపు మాస్టరుగారు తీసుకొందురు. అయినను మనము తాత్సారము చేసిన మిలటరీ కమాండరు శిక్షించినట్లుగ శిక్షించుదురు. ఈ సందర్భములో మా గురువుగారు చెప్పిన "చొక్కా తెల్లగా ఉతుకుకొనుట తేలిక, దానిని ఒక చిన్న మరక కూడా పడకుండా చూచుకొనుట చాల కష్టము" అను మాట గుర్తుకు వచ్చు చున్నది.

(మన చుట్టూ జరుగుచున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నన్ను నేను వార్నింగ్ చేసుకొనుటలో వచ్చిన ఆలోచనా ఫలితమే ఈ అభిప్రాయ సంపుటీ కరణ. ఇది ఇతరులకు కూడా మార్గదర్శకముగ నుండునని భావన. అంతియే కాని ఈ వ్యాసము ఎవరినీ వేలెత్తి చూపుటకు కాదు. )

# FIRST ORIGIN
## under Master's view
**(from Master C.V.V. 's explanation)**

గతసంచిక తరువాయి . . . . . . .

Truth: సత్యము :

మాస్టరుగారు ప్యూర్ స్పెసిఫిక్, స్పెసిఫిక్ ప్యూర్ అను రెండు మాటలు వాడారు. వారి మాటలను యదా తథముగ వాడుటకు అలవాటు పడిననే ఈ యోగమును అర్ధము చేసుకొనుట వీలగును. ప్యూర్ స్పెసిఫిక్ అనగా ఒక నిర్ధిష్ట విశేషము గల మలిన రహిత మయినది.

**Pure specific laver (remaining) as un-limited is truth.**

ఆ విధముగ మలిన రహితమై ఉంటూ అనంతముగ ఉన్న దానిని (సత్యము) ట్రూత్ అన్నారు. అక్కడ ఎలాంటి అలజడి లేదు. సృష్టి లేదు. అలాంటిది (సృష్టి) జరుగవలయునన్న ఒక మొదలు కావలయును.

**2-9-1915 10-55 am - Master's notes volume -1**

**pure specific means - its Charactor is never diminishing nor adding more.**

ప్యూర్ స్పెసిఫిక్ యొక్క ముఖ్య లక్షణము - అది కుంచించుకొనదు, ఽకుంచించుకొనలేదు. తరగదు. అది తనకు మరి కొంతను కలుపుకొనదు. అది నిండైనది. అందువలననే అది మార్పు లేనిది. ఆ విధముగ పెరుగుదల తరుగుదల లేనిది సత్యమైనది.

**If there is begin, the truth will be one side and begin will be in another side. So the begin is a point in truth laver. Truth is limitless Empty. Truth is parabrahmam.**

ఈ సత్యము అనంతమై అందులో ఏమీ లేని తనముగా ఎప్పటినుండో అట్లా ఉంటూ ఉన్నది. దీనినే పరబ్రహ్మం అన్నారు. ఈ సత్య మైన దానిలో ఒక బిగిన్ (మొదలు) అయిన ఈ మొదలు కు రెండు పార్శ్యములను మనము గమనించగలము. అవి 1. మొదలు. 2.సత్యము. అనగా ఈ మొదలు అనేది ఆ



అనంతముగా సత్య స్థితిలో ఉన్న నిండు తనముగా ఉన్న ఆవరణలో ఒక బిందు స్థితిని మొదలు అనవచ్చును.

**The empty in parabrahmam is called truth. If we take the empty as a unit, such unit of empty in stand still position is truth. The empty in motion is called truth motion.**

పరబ్రహ్మం ఆవరణలోని మహా శూన్యమే సత్యము. ఈ సత్యములోని అతి తక్కువ ప్రమాణపు ఎమ్టీ ని గమనించిన అది కదలిక లేని 'సత్య ప్రమాణము' గ **'unit truth'** గ పరిగణించ వచ్చును. ఈ సత్యము యొక్క కదలికను **truth motion** సత్యకదలిక అంటాము. ఈ సత్య కదలిక (లేక) ఈ "ట్రూత్ మోషన్" లోని అతి తక్కువ కదలిక ను ఒక ప్రమాణముగ తీసుకొనిన అందులోని అతి తక్కువ కదలికను పొందిన దానిని "యూనిట్ ట్రూత్ మోషన్" గ పరిగణించాలి. మనము ట్రూత్ అనే నిశ్చలముగ నున్న ఎమ్టీ వేరు. ఆ ఎమ్టీ కి గల కదలిక వేరు. ఈ కదలిక బిగిన్ ద్వారా మొదలయినది.

**To distinguish ether and truth, ether is motion of truth and truth is empty in stillness. This stillness of Empty is symbolized as '-' . When truth is in motion with in the limit then the limit acquires 'Science'. This is otherwise called 'Jnaanam' in telugu.**

ఇక్కడ మనము గమనించ వలసిన విషయములు రెండు ఉన్నవి. ఒకటి కదలిక గలది. రెండు కదలిక లేనిది. ఈ కదలిక లేని దానిని మాస్టరుగారు '-' ఒక గీత గా సూచించారు. అనగా ఇది స్థిరముగ నున్న స్థితి.

ట్రూత్ యొక్క కదలికను మాస్టరుగారు ఈథర్ అన్నారు.

**ether-ic = etheric**

**-ic = where this suffix -ic is there it is adjective i.e. it describes noun or pronoun.**

ట్రూత్ అనేది ఒక హద్దులో కదిలినట్లయిన ఆ హద్దులలో గల ఆవరణ 'Science' ను పొందుతుంది. అనగా జ్ఞానమును పొందుతుంది.

అనగా జ్ఞానము పొందిన ఆవరణ ఒక **noun** అవుతుంది. అనగా ఒక నామ వాచకము అవుతుంది. అనగా ఒక నామమును పొందగల స్థితి పరబ్రహ్మ ఆవరణలో పరబ్రహ్మ భావముతో అలజడి అయి హద్దులు కలిగినప్పుడే అది నామమును పొంద దగినది అయినది.

సత్యము ఎక్కడైతే కదులుతుందో అక్కడ జ్ఞానము ఉంటుంది. ఎక్కడైతే జ్ఞానము ఉంటుందో అక్కడ సత్యము ఉన్నట్లు. పరబ్రహ్మ ఆవరణలో ఏర్పడిన ఈ మొదటి కదలికను మనము గమనించాలి.

**We have already noted that there is truth at begin. Then what is Ether? Motion of truth is Ether. Truth is zero grade in motion a - Motion in pure specific is truth, There in thus specific begin truth. Truth laver limitless. Lavering in zero grade is truth How many levels(laverings) are there in zero grade. Take 4, 1) begin, 2) Motion, 3) Truth, 4) Pure specific. Truth. Out of the pure specific laver forms the truth or Laver form is Truth.**

**1)Pure specific 2)to one side motion 3)Other side begin 4)Truth Laver 5)Laver-are the 5 quallities of Laver.**

మొదట గల కదలికలేని స్థితిని ట్రూత్ అని మనము గమనించాము. అనగా అది ఎలాంటి సంకోచ వ్యాకోచములు లేనిది. ఎలాంటి కదలిక లేనిది. అనగా అక్కడ ఉన్న మహాశూన్యము అనే ద్రవ్యరాశి మరి ఏవిధముగను ఇంకనూ సూక్ష్మీకరింప వీలు కానిది. ఎలాంటి వత్తిడులకు లోను కానిది. మరి ఈథర్ అనగా ట్రూత్ యొక్క కదలిక. ఇందులో మొదలు అనేది ఏర్పడిన తరువాత కదలిక వచ్చినది. ఈ కదలిక వలననే తార తమ్యములు ఏర్పడినవి. ఒక్కడ అవి రెండు అయినవి. ఇక్కడ కదిలేది ఏమిటి. అక్కడ ఉన్న ట్రూత్ కదిలింది. ఈ ట్రూత్ కదలిక ఒకవైపు. అప్పటికి ఇంకా కదలని ట్రూత్ ఇంకొకవైపు ఉన్నది. ఈ విధముగ కదలని ట్రూత్ కు ఎలాంటి గ్రేడ్ లేదు. ఈ కదిలే దానికి కదిలే తనములో గ్రేడ్ తారతమ్యము ఉన్నది. ఈ మొదటి దానికి ఏ గ్రేడ్ లేదు. రెండవది క్రమముగ గ్రేడ్ ను సంతరించుకొనును. అనగా తారతమ్యత క్రమముగ పెరుగును. దీనిని ఈ క్రింది విధముగ సూచించారు.









1. బిగిన్
2.మోషన్
3.ట్రూత్
4.ఒకవైపు బిగిన్

రెండవ వైపు మోషన్ మరియు ప్యూర్ స్పెసిఫిక్

సత్యము మాత్రమే ఉన్న సత్య లోకములో 'ఏమీ' లేని చోట (నిల్ లో)ఒక అలజడి మొదలయి అనగా బిగిన్ నుండి మోషన్ కలిగి ట్రూత్, "ట్రూత్ మోషన్" అయినది. ఈ ట్రూత్ మోషన్ కు హద్దులు ఏర్పడగనే అది జ్ఞానము అయినది. అది జ్ఞానమే కాని ఎవరూ కాదు. అది [illegible] ఉన్నది. దానినే ఈ ప్రక్క బొమ్మలో సూచించిరి.

ఎలాంటి తారతమ్యములు లేని సత్య ప్రదేశములో అనగా గ్రేడ్ లేని ట్రూత్ లో కదలిక వలన గ్రేడ్ ఏర్పడి 'నిల్' అనేది 'నన్' అయినది.




**Master's explantion given on 26-12-1915**

**To take ether in existence every where.**

పైన చెప్పిన 'నన్' అనేది ట్రూత్ లో ఏర్పడ్డ కదలిక. అక్కడ ఎవ్వరూ లేరు. ఏమీ లేదు. ట్రూత్ మోషన్ మాత్రమే ఉన్నది. ఆ "ట్రూత్ మోషన్" పైన చెప్పిన ట్రూత్ ఆధారంగా ఆ ట్రూత్ లో ఉన్నది.

**It is spread and dimentioned**

నన్ అనేది వ్యాపించంది. అది కొలతలు గలదిగా చేయబడినది.

**What is space?**

**Begin -> Motion -> Eternal – Truth.**
**this eternal truth motion is space.**

ట్రూత్ స్థానము ఆధారముగా కదలిక వలన మొదటగా ఏర్పడ్డది ఎటర్నల్ స్పేస్. అనగా పరబ్రహ్మము ఆవరణలో మెదటగా ఆయన సంకల్పముతో శాశ్వత మైన స్పేస్ ఏర్పడినది. ఇది యే బ్రహ్మపురి లేక నిత్య నివాస సత్య లోకము.

పరబ్రహ్మము ఆవరణలో కదలిక లేదు. ఎటర్నల్ స్పేస్ ఆవరణలో కదలిక కలదు. పరబ్రహ్మ ఆవరణలో వత్తిడి లేదు. ఎటర్నల్ ఆవరణలో వత్తిడి కలదు. ప్రక్కన చూపిన బొమ్మను బట్టి బిగిన్‌పైన వత్తిడి ఉన్నట్లుగ మనకు అర్ధమగు చున్నది. ఇటర్నన్ స్పేస్ చుట్టూ ట్రూత్ ఉన్నది. పరబ్రహ్మ ఆవరణలో ఎటర్నల్ స్పేస్ ఉన్నది.




**In ether from begin specific to motion and within ether pressure all round / motion stood. This is a Truth motion to specific stood up as Eternal.**






ఈథర్‌గా అనగా ట్రూత్ మోషన్ గా బిగిన్ స్పెసిఫిక్ ఉండి దాని నుండి ఆ చలన వత్తిడి అన్నివైపులా ఉండి ఆ స్పెసిఫిక్ నిలచి ఉన్నది. ఇది ఇటర్నల్ గా ఉన్నది.

**“Lord Parist” is the eternal standing motion in Laver ring which stood up as truth from “Begin”**

**Parist = that came into existent**

ఈవిధముగ ఇటర్నల్ గా ఉన్న చలన సహిత ఉనికిని **“Lord Parist”**లార్డ్ పరిస్ట్ లేక లార్డ్ అంటారు. ఈ ఆవరణలో గల అన్ని అస్థిత్వములతో ప్రమేయము పెట్టుకొనునది ఇదియే. ఇదియే తన ఆవరణలోని అన్ని అస్థిత్వములకు అధిపతి. మనము అనుకునే పరబ్రహ్మము లేక ప్యూర్ స్పెసిఫిక్ మాత్రము ఇవి యేమియును చేయదు. ప్యూర్ స్పెసిఫిక్ అప్రమేయము.

స్పెసిఫిక్ ప్యూర్ లను తయారు చేయు ఆలోచన వలన ఏర్పడిన బిగిన్‌లు మనము చెప్పుకున్న ఇటర్నల్ స్పేస్ బిగిన్ మొదలయినట్లుగనే పరబ్రహ్మ ఆవరణలోనే మొదలయినవి ఈ లార్డ్ ఆవరణను తొలుచుకొని ఇందులో తన ప్రమేయమును నడుపును. అందువలన వీటి మొదలులను బిగిన్ అని లార్డ్ మొదలును బిగ్ బిగిన్ అని అంటారు.

ఏ బిగిన్ అయినను అసలు మోషన్ లేని చోటనే మొదలవుతుంది. ఆ బిగిన్ లార్డ్ ఆవరణలో వత్తిడికి గురి అవుతుంది.

**2-9-1915 10-55 am - Master's notes volume -1**
**The mercury quality creation. mercury means shrinking to a minimum is its quality.**

పరబ్రహ్మ ఆవరణ లో బిగిన్ అయిన దానికి మెర్క్యూరీ క్వాలిటీ ఉంటుంది. ఈ క్వాలిటీ క్రియేషన్ కు మూలము.

మెర్క్యూరీ క్వాలిటీ అనగా అతి తక్కువ పరిమాణమునకు కుంచించుకొనుట.

ఈ లార్డ్ ఆవరణ లోని వత్తిడికి ఈ బిగిన్ లకు గల మెర్క్యూరీ

క్వాలిటీ వాటిలో క్రియేషన్ (ఉద్భవ) స్థితిని ప్రేరేపిస్తుంది.

**The "begin" is where motion was not. if no truth then only vapour.**

ఏ బిగిన్ అయినను ఈ లార్డ్ ఆవరణలో వ్యాపించి ఒక లిమిట్ ఏర్పరచుకొని అది వత్తిడికి గురి అయి ఆ ఆవరణలో గల ట్రూత్ అనే ద్రవ్యరాశి కేంద్రము వైపుకు కుంచించుకుంటుంది. ఆ విధముగ కుంచించుకొనుట మరల వ్యాకోచించుకొనుట వలన అక్కడ ఒక ఖాళీ ఏర్పడుతుంది. ఈ విధముగ ఏర్పడిన ఖాళీలో ట్రూత్ ఉండదు. మరి ఏమి ఉంటుంది. ఆ ఆవరణలోని కదలికకు గురిఅయిన ట్రూత్ మోషన్ యొక్క క్వాలిటీ (గుణము) లు కలిగిన ట్రూత్ క్వాలిటీ యొక్క ఆవిరి (వేపర్) ఉంటుంది. ఇది ఆ క్వాలిటీకి ప్రత్యేకమైనదే. కానీ దానిని ఆ "ద్రవ్య రాశి" అని అనలేము. ఇది ఎలాంటిదంటే ఈ ద్రవ్యరాశికి రంగు రుచి లేక పోయినను వాసన ఉంటుంది. ఇనుమును కొలిమిలో ఎర్రగా కాల్చినప్పుడు వచ్చు వాసన వేరు, రాగిని కొలిమిలో కాల్చునప్పుడు వచ్చు వాసన వేరు. అదే విధముగ నూనెలో ఒక పిండివంట వేగినప్పుడు వచ్చు వాసన వేరు, ఇంకొక పిండి వంట వేగునప్పుడు వచ్చు వాసన వేరు. ఈ వాసనను ఎంత మొత్తమును ఆస్వాదించినను ఆ పిండి వంటను తిన్న తృప్తి కలుగదు. అట్టిది ఈ వేపర్ లక్షణము. కానీ అసలు పదార్ధము గుణమును అది కలిగి ఉంటంది. అనగా ఒక ఆవరణలో కనీసము ఎలాంటి కదలిక లేని మహాశూన్యము అనే ద్రవ్యరాశి కూడా ఉండే అవకాశము ఉంటుందని ఆ ఆవరణను వేపర్ అంటారు అని దీని ద్వారా మనకు అర్ధమగుచున్నది. లేక దీనినే ఇంకొక విధముగ మనము అర్ధము చేసుకోవాలి. పరబ్రహ్మ ప్రమేయముతో ఒక లిమిట్ లోగల పూర్తి ద్రవ్య రాశి ట్రూత్ మోషన్ కు గురి అయి ఎంతో కొంత మోషన్ ను తనలో ఇముడ్చుకొని ఇనర్షియాతో ఉంటుంది. ఇనర్షియాతో ఉన్న ద్రవ్యరాశి ని వేపర్ అని అనవచ్చునేమో మనము గమనించాలి. ఈ వేపర్ కదలిక గల ద్రవ్యరాశి గుణములను కలిగి ఉంటుంది. కానీ ఏవిధముగను దానిలాగా ప్రవర్తించలేదు.



అట్టిదానిని వేపర్ అనవచ్చును. కొన్ని సందర్భములలో మాస్టరుగారు కొన్ని పొర్పులు వారు చెప్పి చోట పని చేయక పోయినట్లయిన **it goes into vapour** అని అంటారు. అదే విధముగ వేపర్ అనేదానిని గురించి ఎపితీలియల్ ఆవిర్భావములో కూడా చెప్పి ఉన్నారు. ఆ సందర్భములో దాని గురించి చెప్పు కుందాము.

మిగతా . . . . . .రాబోవు సంచికలో

# శ్రద్ధాంజలి

పిడుగురాళ్ళ యోగా స్కూల్ యోగ సాధకులు శ్రీ కట్టమూరి బాలయ్య వయస్సు 62 సం॥, గత 12 సం॥ లనుండి నిత్యము యోగా స్కూలు సాధనా కార్యక్రమములలో పాల్గొనుచూ, చివరి క్షణములలో కూడా యోగా స్కూలు ఆవరణలో గడిపి 8-1-2014న రాత్రి 8-40 గం॥ లకు తుది శ్వాసను వదిలి కుటుంబ సభ్యులను, యోగ మిత్రులను వీడి తన తదుపరి యోగ నిర్వహణ కొరకు మాస్టరుగారి సన్నిధికి చేరిరని తెలియ చేయుటకు చింతించుచున్నాము. ఇందు నిమిత్తము వారి కుటుంబ సభ్యులకు వారితో పరిచయము ఉన్న యోగ మిత్రులందరు ప్రగాఢ సంతాపమును తెలియజేయు చున్నాము.

ఇట్లు

పిడుగురాళ్ళ యోగ సాధక మిత్ర మండలి.

# Symbols - Explanation

## ట్రయాంగిల్

. . . . గతసంచిక ( 2013-6) తరువాయి

ఒక ట్రయాంగిల్ యాక్టివిటీకి ఒక ప్రాక్టికల్ ఉదాహరణను ఇక్కడ వివరించుట అవసరము. ఈ యోగములో ఏర్పరచిన సాధనా విధానము ప్రత్యేకమైనది. ఒక వ్యక్తి కొందరు సాధకులను ఈ యోగములో జేరుటకు ఒక సాధనగా ఉండుట, అతని ద్వారా ఈ యోగములో ఇవ్వబడిన కోర్సులను చేసుకొనుట జరుగును. ఇది మిత్ర మండలి అయినను ఒక గురుకుల వ్యవస్థ మాదిరి గనే నడచును. ఈ యోగములో ఒంటరిగా చేసుకొనుట కంటే గ్రూప్‌గా కలిసి యోగము చేసుకొనుటకు ప్రాధాన్యత కలదు. గ్రూప్ గా సాధన చేసుకొనిన స్కేర్ ప్రిన్సిపుల్ వర్కగును ($n$ మంది కలిసి చేసుకొనిన $n^2$ మందికి సరిపడ ప్రాణ ధార ఆ ఆవరణలోనికి, అక్కడ ఉన్న ప్రతి ఒక్కరిలోనికి ప్రవహించి ప్రక్షాళన కార్యక్రమము జరుగును. ఈపద్ధతి ప్రకారము ప్రతి సాధకుడు గుంపుగా కలిసి సాధన చేసుకొనవలయుననే ఆలోచిస్తాడు. ఒకరికంటే ఎక్కువగా ఎంతమంది కలిసి యోగము చేసుకున్న అంత ఉపయోగకరము.

గ్రూప్‌గా కలిసి సాధన చేయుట వలన ప్రతి పాధకుడు త్వరితగతిన ఉన్నతిని బడయవచ్చును. ఈ సాధనలో ట్రయాంగ్యులర్ వర్కింగ్ జరుగును. అది ఏవిధముగ ట్రయాంగ్యులర్ వర్కింగ్ అగునో మనము పరాశీలిద్దాము.

ఒక గ్రూప్ గా ఈ యోగము చేసుకొనువారిలో ఒకరు సెంట్రల్ మాన్ ఉండును. అతనిని ఫిజికల్ మాస్టర్ అంటారు. అతను ఒక గైడ్. ఒక గురు తుల్యుడు. ప్రతి సాధకుడు ఫిజికల్ మాస్టర్ యొక్క హయ్యర్ మీద తమ థాట్ ను ఉంచవలయును. అప్పుడు ఫిజికల్ మాస్టరు యొక్క హయ్యర్ వద్ద అన్ని థాట్‌లు కేంద్రీకరింపబడి అన్ని థాట్‌లు కలిసి ఏకీకృత సామర్థ్యముగ ప్రతి ఒక్క సాధకుని హయ్యర్ ఆవరణను టాన్జెన్షియల్ గా టచ్ చేయును. ఆవిధముగ టచ్ అయిన ఫోర్స్ వలన ఆ ఆవరణ వత్తిడికి గురిఅయి తనలోని



ఫోర్సులను తన క్రింది లెవెల్స్‌లు నెట్టును. అక్కడినుండి ఆ క్రింది లెవెల్స్‌కు క్రమేణా ఆ వత్తిడి ప్రయాణిస్తుంది. అది క్రమముగ స్థూలమును వరకు చేరును.




అది స్థూలము వరకు చేరు క్రమములో మాంగీ రూట్ నుండి మనయోగములో ఏర్పడిన మంజుల కేంద్రము గుండా క్రిందికి దిగును. ఈ మంజుల కేంద్రము మాంగీ మార్గములో ఉన్న తన సొంతము కాని ఫోర్సులను ప్రక్కలకు విరజిమ్మి తన సొంత ఫోర్సులను మాత్రమే క్రిందకు పంపును. దీనివలన తన ఫోర్సులకంటె ఇతరమైన ఫోర్సులను బయటకు త్రోయుట వలన ప్రతి సారి ప్రక్షాళన అగును. ఆ విధముగ సొంత ఫోర్సులు సిస్టమ్‌లో ఎబ్సార్బ్ అగును. ఈ విధముగ ఒక సాధకుని సంకల్పము మొదట ఫిజికల్

మాస్టరుగారి హయ్యర్ ను తాకుట, అక్కడి నుండి సాధకుని హయ్యకు వచ్చుట అక్కడి నుండి సుషుమ్న మార్గము ద్వారా స్థూల కుండలినికి వచ్చుట ఒక ట్రయాంగిల్ వర్కుగా జరుగును. ఈ విషయమును ఈ క్రింది బొమ్మలో విడిగా చూడ వచ్చును.




ఇక్కడ ఒక సాధకుని థాట్ పవర్ ఫిజికల్ మాస్టర్ హయ్యర్ ను చేరి ప్రాణశక్తిగా మారి మరలన సాధకుని హయ్యర్ లెవెల్స్ గుండా ప్రయాణించి క్రిందికి దిగివచ్చుచూ ప్రక్షాళనా కార్యక్రమమును ఒక క్రమ బద్ధముగ జరుగునట్లు చేసి ఈ యోగ లక్ష్యమైన సత్య నిత్య అమృత ప్యూర్ మెర్రీ లైఫ్‌కు అవసరమైన విధముగ A కోర్సు పూర్తి యగునట్లుగ చేయును. ఇలాంటి విధానము మరియే ఇతర యోగ విధానములో లేదు. ఇది ఈ యోగములో ఏర్పరచబడిన ప్రత్యేక పద్ధతి.

మిగతా ..... రాబోవు సంచికలో



# పదార్థము యదార్థమా కాదా?

గతసంచిక తరువాయి . . . . . .

ఇప్పటికి మనము చెప్పుకున్నంతవరకు పంచభూతములు అనేవి పదార్థమూలములు. ఈ పంచభూతములకు మూలము అపంచీకృత పంచ తన్మాత్రలు అనియు, ఈ తన్మాత్రలు పంచీకృతమగుట వలన పంచభూతములు ఏర్పడినవనియు వేదములు నిర్ధారణ చేసినట్లుగా మనకు అర్థమగుచున్నది. ఈ పంచభూతములను దైవీయ శక్తులుగ వేదము చెప్పుచున్నది. దైవీయ శక్తులు అనగా అరూప కేంద్రీకృత శక్తి స్థితులు. పంచభూతములలోని ఒక్కొక్కదానికి ఒక్కొక్క దైవతా స్వరూపమును ఏర్పరచిరి. ఆకాశమనే దానికి ఆకాశ దేవత అని దానికి ఆకాశవాణి అనే శబ్దములను ప్రసరింపచేయగల దనియు, అది సాక్షీ భూతముగ ఎల్లవేళలా అన్ని విషయములను గ్రహించుచూ అవసరమైనప్పుడు సాక్ష్యమును ఇవ్వగల స్థితిలో ఉండుననియు మనవారు చెప్పుదురు. అదేవిధముగ అగ్నికి - అగ్ని దేవుడు అనియు, వాయువుకు - వాయుదేవుడు అనియు, అదే విధముగ జలమునకు - జల దేవతలను, భూమికి - భూదేవిని ప్రతిపాదించిరి. దేవత అనగా ఒక సమీకృత శక్తి (concentrated energy) ని దేవతగా చెప్పిరి. ఇప్పుడు శాస్త్రవేత్తలు కూడా సమీకృత స్థితులయిన పంచభూతములకు కాన్షస్‌నెస్ ఉన్నట్లుగ చెప్పుట జరిగినది. ఈ విషయమును ఇతర సందర్భములలో ఉటంకించుట జరిగినది. అనగా ఒక శక్తి ఆవరణ కు హద్దులు ఏర్పడినప్పుడు అది ఒక శక్తి ఆవరణ గల రూపముగనూ, జీవ ఆవరణగను పని చేసి ఒక జీవమునకు గల అన్ని లక్షణములతో అది ప్రవర్చిగలదు అని తెలియుచున్నది. అవసరమైనచో అది ఒక జీవ రూపమును కూడా పొందగలదని మన వేదములు చెప్పుచున్నవి.

మన యోగములో ఎక్కడా పంచ తన్మాత్రల గురించిగాని, పంచ భూతముల గురించి గాని ప్రసావించినట్లుగ లేదు. మనము చూచుచున్న స్థూల భూమి గాని, నీరు గాని, వాయువుగాని ఇవి అన్నియు సైన్స్ చెప్పు

104(118) మూలకముల సమ్మేళనములే. హైడ్రోజన్, హీలియమ్ మొదలుగా గల మూలకములకు పంచభూతములకు పోలిక లేదు. ఇవి స్థూలముగా కనిపించు పదార్ధములు. వీటిని మనము సూక్ష్మాతి సూక్ష్మ గా విభజించుచూ పోయిన ఎలక్ట్రానులు పాజిట్రానులు క్వార్క్లు మొదలుగా గల సూక్ష్మ పదార్ధములు వచ్చును. వీటికి పంచభూతములకు సంబంధము ఏమయినా ఉన్నదా? అనే విషయము ను పరిశీలించ వలసి ఉన్నది. పదార్ధమందు గల ప్రతి సూక్ష్మ ఆవరణను మనము విడదీయ వచ్చును.

ఒక ఆవరణలో గల పదార్ధమును వేడిమికి గురి చేసిన స్థూల పదార్ధము ద్రవపదార్ధముగను, ద్రవ పదార్ధము వాయు పదార్ధముగను, వాయు పదార్ధము ప్లాస్మాగను (పదార్ధము యొక్క నాలుగవ స్థాయి - పాజిటివ్ నెగెటివ్ అయనైజ్డ్ పార్టికల్స్గా ఒక అయనైజ్డ్ ఆవరణగా) మారును. ప్లాస్మా అనగా ఆ ఆవరణలో అత్యధిక ఎలక్ట్రానిక్ పార్టికిల్స్ తో ఆ ఆవరణ అంతయు ఎలక్ట్రోమాగ్నెటిక్ ఆవరణ గా మారును. అనగా ఎలక్ట్రానిక్ పదార్ధము (ద్రవ్యరాశి)నకు సూక్షతర స్థితి, ఎలక్ట్రిక్ మరియు మాగ్నెటిక్ ఆవరణలు.

ఒక క్లోజ్డ్ ఆవరణను అందులో ఉన్న ద్రవ్య రాశిని కుంచించుకొను నట్లు చేసిన ఆ ఆవరణ వేడెక్కును. ఇంకనూ కుంచించుకొను నట్లు చేసిన అది అమిత మైన వేడిమికి గురియగును. మనము పైన పేర్కొన్న ప్లాస్మా అనే స్థితి ఆత్యధికముగ కుంచించుకున్న ఎన్నో చిన్న ఆవరణలు. ఈ చిన్న చిన్న ఆవరణలు వాటికి గల మెర్క్యురీ అనే క్వాలిటీ వల్ల ఒకే ఆవరణగా కనబడుచున్నది. (కొన్ని కాగడాలను ఒక చోటికి చేర్చిన ఆ కాగడాల మంటలు వేటికవి వేరయినను ఒకటిగనే కలిసి మండును. ఒకదానికొకటి ప్రేరణగా, ఒకదానిని ఇంకొకటి ఉత్తేజ పరచునదిగా, సామూహికత్వపు వేగవంత ఉత్తేజముతో ప్రజ్వలిత చలన వేగముతో ప్రకాశించును. వాటిని విడదీసిన వేటికవిగ తమ తేజమును వదులుకొనక ప్రకాశించును. కలిసి ఉన్నప్పుడు జరుగు వేగవంత చర్యను మనము గుర్తుంచుకొన వలసి ఉన్నది. ఇలాంటి వేగవంత జర్య కొరకే జీవ మూలములు అయిన ఇండివిడ్యువల్స్ (కాగడాలలోని కర్రల లాంటి ఆధారములు)ను మాంగీలుగ చేయవలసి వచ్చినది.



మనము ఇప్పటి వరకు అవగాహన చేసుకున్న దానిని బట్టి మనము చూచు పదార్ధము యొక్క అతి సూక్ష్మ స్థితి ని ఒక ఉత్సాహవంత అగ్ని ఆవరణగా పరిగణించ వచ్చును. ఇది ఒక ద్రవ్యరాశి యొక్క ఉత్సాహము క్రిందికి వచ్చును. ఇక్కడ గల ద్రవ్యరాశి సూక్ష్మాతి సూక్ష్మము. దానికి గల ఉత్సాహము దానిని అంటి పెట్టుకొని ఉన్న భావము యొక్క ప్రేరణ.

సహజముగ భావము తన నుండి తనననుసరించుకొని ఉండునట్లుగ ఉప భావములను ఉద్భవింపచేయును. ఈ దిధముగ ఉద్భవింపబడిన భావములు అక్కడ గల ద్రవ్యరాశిని ఆవహించును. ఈ భావములు ఇంక తననుండి కొనసాగింపుగ ఉప భావములను ఉద్భవింపలేని స్థితి ఏదయితే ఉందో అదే కదగట్టు భావము, భావప్రేరిత ద్రవ్యరాశి. అట్టి అత్యల్ప స్థితి యే ఆకాశ తన్మాత్ర. దాని భావము అర్ధ భాగపు ఆవరణలుగ (పదముగ) ఈ విశ్వమున ఉండుట వలన ఆ భావముతో కలిసి ఉన్న ఆకాశ ద్రవ్యమును ఆకాశ తన్మాత్ర పదార్ధము అన్నారు. ఇండివిడ్యువల్ లోని ఆకాశ తత్వమును "స్కై" అని విశ్వములోని సామూహికత్వములోని ఆకాశ తత్వమును "స్పేస్" అని అన్నారు.

అదే విధముగ కుంచించుకొనుట వలన ఇండివిడ్యువల్ లో ఏర్పడిన అగ్ని ఆవరణ యొక్క అత్యల్ప పదార్ధము ఆ ఇండివిడ్యువల్ యొక్క అగ్ని తన్మాత్ర పదార్ధము. అదే విధముగ విశ్వములోని అనేక ఇండివిడ్యువల్ స్పేస్ ల వత్తిడి వలన ఏర్పడిన అగ్ని వి విశ్వాగ్ని అని అన వచ్చును.

ఇలాంటి అంశల సామూహిక ఘనీభవ స్థితియే విశ్వములోని పదార్ధ స్వరూపము. ఏదయితే తననుండి ఎలాంటి చర్యవల్లనూ ఇంకొక పదార్ధమును జనింప చేయలేని లేవో

ఇలాంటి భావ ప్రేరణల సమూహ స్థితియే పదార్ధము. అనగా భావము సత్యము. పదార్ధము యదార్ధము, నిత్యము. పదార్ధమునకు సాంద్రత సూక్ష్మత ఉండును కానీ నిత్య అనిత్యత్వములను రెండు స్థితులు లేవు.

మాస్టరుగారు 13 ప్లానెటరీ ఫోర్సెస్ కోర్సు నందు ఫైర్లీ సెల్స్ (firely cells) అనిరి. ఈ విషయమును మనము విపులముగ విశ్లేషించిన కొన్ని

విషయములు తెలియును.

**firely = fire + lie+ ee**

**fire =** అగ్ని **; lie = exist =** ఉండుట; **-ee = personified**

**cells =** ఒక గదిలో బంధించి ఉంచుట.

అన్‌మానిఫెస్టెడ్ స్టేట్ (వర్టికల్)గా ఉన్న ఫైర్ ను హారిజాంటల్ (సాకారము) గా ఒక ఆవరణలో ఒక నామ రూప స్థితిలో ఉంచు క్రియావిధానమును **firely cells** అనిరి. విశ్వావరణ లోనికి ఒక ఎనర్జీ ఫారమ్ గా అసలు చోటు నుండి ఫైర్ ఎస్కేప్ గా విశ్వములోనికి వచ్చిన దానిని ఒక రూప స్థితి ఆవరణగా తీసుకొనిరి. ఆవిధముగ ఫైర్ ఎస్కేప్ గ వచ్చిన ఆవరణ ఒక ఇండివిడ్యువల్ సోర్స్ నుండి వచ్చినది. అది వచ్చునప్పుడు దానిలో భావ ప్రేరిత అతి సూక్ష్మ (మహా శూన్యము అనే ద్రవ్య రాశి ఒకానొక భావ ప్రేరిత ద్రవ్య రాశిగ నున్నది. అది మెర్క్యూరీ అనే లక్షణముతో కుంచించుకొనుట వలన ఒక వేడి ఆవరణగా మారినది. అదియే ఫైర్లీ సెల్ గా అయినది. అనగా అది విశ్వములొనికి వచ్చిన తరువాతనే ఒక అగ్ని ఆవరణగా మారినది. ఈ అగ్ని ఆవరణలే చల్లారగా చల్లారగా మనము చూచుచున్న పదార్థముగ అయినది. ఈ అగ్ని ఆవరణలకు మూలములు శాశ్వతావరణలోని ఇండివిడ్యువల్ అస్థిత్వములు. విశ్వములోని పదార్థ మూలము అయిన ప్రతి అగ్ని ఆవరణ ఒక ఇండివిడ్యువల్ అస్థిత్వము యొక్క సూక్ష్మాతి సూక్ష్మ అంశ భాగమే.

పదార్ధముగా కనబడు ద్రవ్యరాశి పంచ భూతాత్మకము. ఇది అతి సూక్ష్మ ద్రవ్య రాశి కుంచించుకొనుట వలన ఏర్పడినది. ద్రవ్యరాశిని సూక్ష్మాతి సూక్ష్మముగ విభజించిన మహాశూన్యము అనే ద్రవ్యరాశి ఏర్పడును. ఈ మహాశూన్యమునే మాష్టరుగారు సత్యమనిరి. అది సత్యమైన మనము చూచు పంచభూతాత్మక ద్రవ్యరాశి కూడా సత్యమే. ఇది యదార్ధ భిన్నము కాదు.

మరి వేదాంతులు పదార్ధమును వీడండి, యదార్ధమును పట్టుకొనండి అని వారి వేదాంత ఉపన్యాసములలో పదే పదే చెప్పు చున్నారు. మరి మనము దేనిని పట్టుకోవాలి? దేనిని వదలాలి?



# పరిప్రశ్న

. . . . గతసంచిక తరువాయి

జీవికి ఇంకొక జీవి ఆహారమగుట సమంజసమా?

ఈ గుడ్‌డోమ్ విధానము ఏర్పడినప్పటినుండి మహాపరనిర్వాణ నుండి స్థూలము వరకు అన్ని లెవెల్స్‌లోని నిర్మాణ సూత్రములు పని చేయుట మొదలుపెట్టి మహా పరనిర్వాణలో బీజము ఏర్పడి స్థూల ఆవరణలో పరిణామము చెందుట, పరిణామ క్రమము అయిన తరువాత ఇవ్వల్యూషన్ ద్వారా ఇండివిడ్యువల్ "me" లోనికి పీల్చుకొనుట జరుగును. ఈ క్రమములో ఇండివిడ్యువల్ "me" కణమునకు జీవావరణ, దానికి పొరలుగ మహాపరనిర్వాణ నుండి స్థూలము వరకు ఆవరణలు ఏర్పడి రక్త మాంసములతో, ఎముకలతో కూడిన శరీరము గల జీవ రాశి ఏర్పడినది. ఈ జీవరాశికి గల డైరెక్ట్ కనెక్షన్ వలన కదలిక, గ్రాహ్యము, స్వయం నియంత్రణ, కతృత్వము, ఇతరులను అనుసరించు తనము, ఇతరులతో సంప్రదించు తనము, ఇతరులపై ఆధారపడు తనము ఏర్పడినవి. ఈ క్రమ వికాస పరిణామ క్రమములో బుద్ధిజీవులు అయిన మానవులు ఏర్పడిరి.

పైన చెప్పిన డైరెక్ట్ లైన్ వలన తన స్థాయి కంటె తక్కువ స్థాయిగల జీవ తత్త్వములను తనలోనికి తీసుకొని తన సొంత-సాధారణ ఎరుకకు సమతుల్య స్థితులను తనలో ఇముడ్చుకొని మిగిలిన వాటిని బయటకు నెట్టివేయుట జరుగుచూ తన జీవావరణ సామర్థ్యమును పెంపొందించుకొనుట, వాటిద్వారా తన స్వంత అవయవములకు పుష్టిని ఏర్పరచుట జరుగుచున్నది. ఒక జీవము తనదైన అవయవ వృద్ధిని చేసుకొనుటకు తనదాకా వచ్చిన సామూహిక సాధారణ ఎరుక నుండి ఇండివిడ్యువల్‌కు గల ఎరుకలను ఇవ్వల్యూషన్ (తనలోనికి ముడుచుకొనుచూ ఇముడ్చుకొను తత్త్వము) ద్వారా తన స్వకీయ ఎరుకను గ్రహించుట, తన రివాల్వింగ్ పవర్‌ను పెంచుకొనుట అనేది స్వకీయ ఎరుక ఎదుగుదల ప్రక్రియ.

ఈ విధానము వలన మనకు తెలియుచున్నది ఏమనగా విశ్వములోని జీవ తత్త్వము విశ్వమునుండి పంచభూతములను, ఎవరినీ ప్రతిఘటించని శాఖాహారమును తీసుకొని తనకు అవసరమైన రక్త, మాంస, మజ్జ, ఎముకలను తయారుచేసుకొనుచున్నది. తను వదిలివేయగా మిగిలినది తనలోని ధాతుజాల సమ్మేళనమునకు సంబంధించిన ధాతుజాలము. వాటిని తన ధాతు మిశ్రమములోనికి క్రమేణా ఇముడ్చుకొనును.

ఈ విశ్వములోని ప్రతి జీవి ఒక ప్రత్యేకత గల ధాతుజాల సమ్మేళనము. ఈ ధాతుజాల సమ్మేళనము తనకే సొంతము. ఈ ధాతుజాలము ఇతరులకు అన్యమైనదే

ఎవరి అస్థిత్వమును వారు నిలుపుకొనుటకు వారు తమకు అందుబాటులో గల జీవ తత్త్వమును తమలో ఇముడ్చుకొనుటకు ప్రయత్నము చేయుట ఉన్నతిలో భాగమే. దీనినే ఇంగ్లీష్‌లో **strugle for existance** (ఉనికిని కాపాడుకొను పోరాటము) అని అంటారు.

ప్రతి జీవికి ఒక మెమోరాండమ్ ఉంటుంది. దానికనుగుణంగా అది తనకు అవసరమైన జీవ ధాతు సంగ్రహణము చేస్తుంది. ఈ విషయములో ఏ జీవి ఇంకొక జీవి ధాతు సమీకరణముతో సరిపోదు. తనకు అక్కరలేని వాటిని అది విసర్జిస్తుంది. తనకు అక్కరలేని వాటిలో ఇతరులకు అవసరమయినవి ఉండుట సహజమే. వృక్షములు వాతావరణము నుండి కార్బన్‌డయాక్సైడ్‌ను గ్రహించి మిగిలిన వాయువులను బయటకు వదలును. అది మిగిలిన జీవకోటికి అవసరము. వృక్షములనుండి వచ్చిన కాయలు, పండ్లు మొదలగునవి వాటి విసర్జములే. అవి వాటికి అక్కరలేదు.

కానీ రక్తమాంసములుగల ఏ జీవి తను తయారుచేసుకొనిన రక్తమాంసములను తన నుండి విసర్జించదు. అవి వాటికి అవసరము. అవి వాటి సొంత ధాతువు సమ్మేళనా స్థితులు. అవి ఇతరులకు అవసరముకాదు, ఉపయోగపడవు. వాటిని ఏదో ఒక రూపముగ ఇతర జీవులు గ్రహించిన వాటిని సూక్ష్మాతి సూక్ష్మముగ విభజించి విసర్జించవలసినదియే. సూక్ష్మాతి



సూక్ష్మముగ విడగొట్టుట యనగా వాటి సూక్ష్మ స్థితి అయిన మహాపరనిర్వాణ వరకు వాటిని విడగొట్టవలయును. ఇంత శ్రమపడినను అవి తన జీవ ధాతుజాల వృద్ధికిగానీ, తన ఇండివిడ్యువల్ యొక్క స్వకీయ ధాతు సమ్మేళనమునకుగానీ పనికిరావు. అందువలన తను తీసుకున్న ఇతర జీవుల రక్తమాంసములు తన సాధారణ జీవ ధాతు వృద్ధికిగానీ, తన స్వంత ధాతు వృద్ధివలన చేకూరవలసిన ఆధ్యాత్మిక ఉన్నతికిగానీ ఉపయోగపడవు. వాటిని ఈ విడగొట్టు విధానము ద్వారా ఏదో ఒక లెవెల్‌లో విసర్జించును. అందువలన మాంసాహార విసర్జన ఆధ్యాత్మిక ఉన్నతి కోరువారికి ముఖ్య అవసరమై ఉన్నది.

ఒక వ్యక్తి నిజమయిన ఆధ్యాత్మిక ఉన్నతిని (పరలోక సత్య నిత్య ప్యూర్ మెర్రీలైఫ్) పొందవలయునన్న ఇహలోకమున కూడా పరిశుద్ధత, ప్రశాంతత ఉండుట అవసరము. పరలోకము అనగా కాస్మిక్ ఫీల్డ్‌లోని సూక్ష్మాతి సూక్ష్మ లెవెల్స్ అయిన స్థూలము నుండి మహాపర నిర్వాణ వరకు. ఒక వ్యక్తి యొక్క మహా పరనిర్వాణలో గల ప్రాసెస్‌ల సూక్ష్మ స్థితి క్రమముగ ప్రతి లెవెల్‌లో కండెన్స్ అగుచూ స్థూలము ఏర్పడును. ఈ లెవెల్స్ ద్వారా ఇంప్యూరిటీస్ క్రమముగ స్థూలము ద్వారా బయటకు నెట్టుటయే జన్మ పరంపర లక్ష్యము. ప్యూరిఫికేషన్ అనగా ఇండివిడ్యువల్ పొంది ఉన్న అన్య ఎరుకల విసర్జన విధానము మాత్రమే. మనము తీసుకున్న ఆహార పదార్థములోని స్వంత ఎరుకను గ్రహించి అన్య ఎరుకలను బాహ్యమునకు వదులుట మనము చేయవలసిన పని. అట్లుగాక స్థూల శరీరము అన్య ఎరుకలు కలిసి ఉన్న పదార్థములను గ్రహించుట వలన మన స్థూలమేకాక సూక్ష్మాతిసూక్ష్మ లెవెల్స్ మలిన మగుట జరుగును. మన జాతక చక్రము లేక మన మెమొరాండమ్ యొక్క క్రియా విధానము మన స్థూల శరీరమునకు మాత్రమే కాక అన్ని లెవెల్స్‌లోని ప్రాసెస్‌లను యదాతథముగ ఎప్పటికప్పుడు సమతుల్యముగ, జాతక చక్ర క్రియా విధానమునకు భంగము జరుగకుండునట్లు చేయుట దాని పని. మనము తీసుకున్న ఆహారము సూక్ష్మాతి సూక్ష్మముగ విభజింపబడి దానివలన వచ్చు పుష్టిని అన్ని లెవెల్స్‌లో వాడుకొనుట జరుగును. జాతక

చక్రము యొక్క విధానము మన ఇండివిడ్యువల్‌ను ప్యూరిఫై చేయుట, అట్లు జరుగుటకు అవసరమైన క్రియా విధానమును అమలుచేయుట, మన హయ్యర్ లెవెల్స్ నుండి వచ్చు ఇంప్రెషన్స్‌ను స్థూలము రిసీవ్ చేసుకొని పని చేయును. అందువలన మనము మన ఆహారము ద్వారా వీటిని మలిన పరచి అవి మనకు ఇవ్వవలసిన ఇంప్రెషన్స్‌ను జాతక చక్ర విధి విధానమును యదాతథముగ అందించు పరిస్థితికి అవరోధము కలిగించినట్లు అగును.

స్థూల మానవ దేహములోని ప్రతి అణువు తన యాస్ట్రల్ బాడీలోని, మానసిక బాడీలోని ప్రతి అణువుతో అనుసంధానమై ఒకదానికొకటి ప్రతిరూపముగ ఉండును. అందువలన స్థూలములో ఆహారముగ తీసుకున్న ప్రతి అణువు యొక్క స్వభావము అన్నింటిలో ప్రతిఫలించును. అందువలన మనము తీసుకొనే ఆహారము సాత్వికముగనున్న దాని ప్రభావము సహజ స్వభావమునకు అడ్డురాదు. అట్లుగాక తామస, రాజస ఆహారములు వాటి స్వభావములను అన్ని లెవెల్స్‌లో ప్రభావింపచేసి జాతకచక్ర యదాతథ స్థితి గమనమునకు అంతరాయముగ నుండును. అందువలన ఈ జన్మలో జాతకచక్రము ప్రకారము పొందవలసిన ఆధ్యాత్మిక ఉన్నతిని పొందుటకు అంతరాయము కలుగును. ఈ అంతరాయమును కలిగించు అనేక పరిస్థితులనే సాధారణముగ మనము కర్మ అనుచున్నాము.

మాంసాహారము తీసుకొనుట వలన దానిని జీర్ణము చేసుకొనుటకు అధిక శ్రమ, అది అరుగునంత వరకు మత్తుగ నుండుట, ఆ మత్తు ఆధ్యాత్మిక అభ్యాసములకు ఆటంకముగ ఉండును.

ఆధ్యాత్మిక ఉన్నతి కోరువారు మాంసాహారమును తప్పనిసరిగా విసర్జించవలయును.

ముఖ్యముగ మన నూతన యోగములోని న్యూ డైరెక్ట్‌లైన్ వలన స్వంత ధాతువులు హయ్యర్ లెవెల్స్ నుండి విశ్వావరణలోని జీవావరణ వరకు వచ్చి, జీవావరణలోని పరదేశీయ పర ధాతు విచ్ఛేదన చేయుట వాటిని బయటకు నెట్టివేయుట వేగవంతమగును. మనము స్వకీయేతర ధాతువుల



సంయోగ స్థితిని విచ్ఛేదించి బయటకు నెట్టివేయుటయే అసలయిన ఉన్నతి అని భావించుచున్న సమయంలో సాంద్రతగల ఇతర (స్వకీయము కాని) ధాతువులను మన ఆవరణలోనికి చేర్చి వాటిని అధిక ప్రయాసతో విసర్జించుకొనుట తెలియని మూర్ఖత్వమే అవుతుంది.

ప్రతి ఇండివిడ్యువల్ నుండి “స్మాల్ బాంగ్”గా విశ్వావరణలోనికి ఫైర్ “ఎస్కేప్”లుగా వెదజల్లబడిన ఇండివిడ్యువల్ ఎరుకలు స్పాన్ స్పెల్లింగ్-స్పాన్ ష్రింకింగ్‌ల వలన ఏక స్వభావ ముతక ఎరుకలు (ఇండివిడ్యువల్ గ్రాస్ కాన్షస్) ఒకచోటికి చేరుట ఒక స్థాయిలోను (భూమి ఘనీభవ స్థాయిలో ముతక ఖనిజ గనులు ఏర్పడినట్లు), విశ్వములోనికి వచ్చిన మొత్తము ఎరుకలు ఏక మూసగా చేరుట, రెండవ స్థాయిలోను జరిగి విశ్వము బిగ్‌బాంగ్‌గా ఆవిర్భవించినది. అది ఘనీభవించుచూ పరిణామమును చెందుచూ మినరల్, వెజిటబుల్ స్థాయిలు, ఆ తరువాత గుడ్‌డోమ్ ద్వారా ఇండివిడ్యువల్ సోర్స్‌ల నుండి ఇండివిడ్యువల్ గ్రాస్‌కాన్షస్‌కు డైరెక్ట్ అనుసంధానము ఏర్పడి రక్తమాంసములతో కూడిన జీవము, ఆ జీవ పరిణామ క్రమము ద్వారా మానవులుగా బుద్ధిజీవుల ఆవిర్భావము జరిగినది. ఇప్పుడు న్యూడైరెక్ట్ లైన్ ద్వారా “ఇండివిడ్యువల్ హయ్యస్ట్” నుండి కాస్మోస్‌లోని ఇండివిడ్యువల్ గ్రాస్ కాన్షస్ (ఆత్మ)కు అనుసంధానము ఏర్పరచి సత్య నిత్య అమృత ప్యూర్ మెర్రీ లైఫ్ రూపముల ఆవిర్భావము కొరకు నూతన పరిణామ క్రమము ఏర్పరచబడినది. ఆ విధానమునకు మాంసాహారము ఎంత ఇబ్బందికరమో పైన చెప్పిన విధముగా మనము తెలుసుకొని మాంసాహారమును విసర్జించవలయును.

ఒంగోలు మాస్టరుగారు ఈ యోగములో చేరు సాధకులు పాటించవలసిన రెండు నియమములను వారి యోగ సమాచార కరపత్రమందు సూచించిరి. అవి...

“మద్య మాంసములను విసర్జించవలెను. కుటుంబ పోషణార్థము జరుగవలసిన వృత్తులయందు మాత్రమే కాలమును వినియోగించవలెనుగాని ఇతరులతో

సంఘట్టనము సంభవించు ఏ ఇతరోద్యమములయందును పాల్గొనరాదు".

ఇతర యోగములలో చెప్పినట్లుగా అనేక నియమములను పెట్టలేదు. ముఖ్యముగ మద్య మాంసములను విడనాడమనిరి, అనగా ఈ నియమము ఎంత ముఖ్యమైనదో మనము ఈ వ్యాసము ద్వారా తెలుసుకొనుట జరిగినది. దీని తరువాత ముఖ్యమైనది అనవసర సంఘట్టనములయందు పాల్గొనుట. అనగా ఈ రెంటి వలన అన్య ఎరుకల అంటు మనదాకా, మన అంతరాంతరము దాకా చేరుచున్నది అని మనము గమనించాలి. ఎప్పటికప్పుడు మనము చేయు సాంఘిక జీవనములో ఏవిధముగ అంటించుకొనకుండునట్లుగ జీవించవలయునో గమనించవలసి ఉన్నది. అనగా మనము అన్ని విధములుగా అంటరాని వారిగ జీవించుటకు అలవాటు పడాలి.

ఈ సందర్భముగ మా గురువుగారు (శ్రీజొన్నలగడ్డ కృష్ణమూర్తిగారు) పొందిన అనుభవమును చెప్పుట అసందర్భము కాకపోవచ్చును. వారు డిగ్రీ చదువుకునే రోజులలో ఒకసారి కోడి గుడ్డును తినిరి. ఆ తరువాతి కాలములో వారు షుమారు ఆరేడు సంవత్సరముల తరువాత ఈ యోగములో చేరిరి. ఈ యోగమును అనుష్ఠించు కాలములో ఒకరోజు వారు అంతర్ముఖమై ఉన్న సమయమున కోడి కూత లోపలి నుండి వినబడినది. వారి మాటల ప్రకారము ఎప్పుడో తిన్నటువంటిది, స్థూలముగ జీర్ణమైపోయినను దాని సూక్ష్మస్థితులు అంతరాంతరమున సమసిపోక ఈ యోగము ద్వారా కదిలింపబడి ప్రాణమును పొంది దాని పరిణామ విధానముననుసరించి (రూపమును తీసుకొని) విచ్ఛిన్నమైనది.

మనకు అవసరము లేనటువంటి అనేక విషయములు మనదాకా రావటము, వాటిలో మనము తలదూర్చటము, వాటి విషయవాసనలు మన అంతరాంతరములలో పేరుకొని ఉండటము జరుగును. వీటిని మనము ఎప్పటికీ మన జీవన విధానముద్వారా వదిలించుకొనలేము. మన యోగము మాత్రము జన్మజన్మలనుండి ఈ విధముగ పేరుకున్న వాటిని అనేక విధములుగా విచ్ఛిన్నము చేసి మన అంతరాంతములనుండి బయటకు నెట్టి



వేయును. సహజముగ మన శరీర సిద్ధాంతము కూడా అటువంటిదే. మనకు పడని పదార్ధమును మన లోపల ఉంచుకొనదు. దానిని తనలోని విసర్జనా అవయవముల ద్వారా బయటకు నెట్టివేయును. ఇది శరీర సహజ ధర్మము.

మాంసాహారము తీసుకొనుట వలన దానిని జీర్ణము చేసుకొనుటకు అధిక శ్రమ, అది అరుగునంత వరకు మత్తుగ నుండుట, ఆ మత్తు ఆధ్యాత్మిక అభ్యాసములకు ఆటంకముగ ఉండును.

ఆధ్యాత్మిక ఉన్నతి కోరువారు మాంసాహారమును తప్పనిసరిగ విసర్జించవలయును.

ఒక జీవము పదాదర్ధమును ఆశ్రయించి ఉన్నప్పుడు అది జీవ

---0---

## పదార్ధము యదార్ధమా కాదా?

**27వ పేజీ తరువాయి**

పదార్ధముగ పరిగణింపబడును. జీవము మాత్రమే ఆ పదార్ధమును వృద్ధి చేయగలదు. జీవము విశ్వములోని పంచభూతములను గ్రహించి దానితో అనుసంధానమును ఏర్పరచుకొని తనలో తనతో ఇముడ్చుకొని ఉండగలదు. ఈ ఇముడ్చుకొను విధానములో పదార్ధముతో అనుసంధానమైన జీవము పరిణతిని పొందగలదు. మనము చూచు పంచభూతాత్మక విశ్వము తనంత తానుగ పరిణతిని పొందలేదు. అంతమాత్రమున అది జ్ఞాన రహితమైన దనియు, చలన రహితమైనదనియు అనలేము. అందులో పైన మనము పేర్కొన్నట్లుగ అతి వేగవంతమైన చలనము ప్లాస్మా అనే ద్రవ్యరాశిలోను, అంతకంటే తక్కువగా వాయు స్థితిలోను, అంతకంటే తక్కువగా ద్రవ స్థితి లోను, అంతకంటే తక్కువగా ఘన స్థితిలోను ఉంటుంది.

పదార్ధమును సంఘటిత పరచి జీవ స్థితిలో ఉంచు జీవము పదార్ధమును సంఘటిత పరచు సామర్ధ్యము దానికి ఎక్కడినుండి వచ్చినది. ఆ విధమైన సామర్ధ్యము కలిగిన జీవము యదార్ధమా? ఇదియేనా పండితులు చెప్పు యదార్ధము? జీవము జ్ఞానము ఒకటేనా?

మిగతా. . . . . రాబోవు మాసంచికలో

# మిత్ర వాక్యములు

♦ఎడతెగని (తెంపులేని) భగవత్ చైతన్య ప్రవాహమును మనస్సునందు నిలిపియుంచుటయే ధ్యానమనబడును. ఐహిక వాంఛలన్నియును మానసిక ప్రపంచమున ప్రవేశింపబడనీయక వెలుపలకు తరిమి నెట్టబడును. భగవంతుని గూర్చిన తలంపులతోడను, భగవత్ ప్రత్యక్ష భావములతో పరిపూర్ణమై యుండును. మనము "నెంబర్ వన్" చేయునప్పుడు మన మనస్సును మనలోని మాస్టరు మీద (ప్రభు తత్త్వము మీద) కేంద్రీకరించుట, దానిని మనలోని "ఉయ్" లెవెల్స్ మీద ప్రభుతత్త్వమును ప్రసరింప చేయునట్లు చేయుట అందువలన వచ్చు స్పందనలను గమనించుట మీద మనస్సును కేంద్రీకరించుట వలన బాహ్య విషయములకు దూరముగ ఉండవచ్చును. ఇది ధ్యాన మార్గము కంటే ఉత్తమమయిన మార్గము. ఇక్కడ మనము గమనిగ ఉంటాము. ఇక్కడ బాహ్య అంతర్ స్పృహలు ఏక కాలమున ఉండును. అందువలన గిడ్డీనెస్ ఉండదు.

♦ ఒక భంగిమలో కనీసము ఒక నిముషము పాటు కదలక స్థిర చిత్తముతో ఉండగలిగిన మన చుట్టూ గల ఆవరణ నుండి ప్రాణ శక్తిని మనము గ్రహించ గలుగుదుము. అంగ విన్యాసము వలన శరీరమునకు విశ్రాంతి లభించును. ఆసన స్థిరత (ఆసన శుద్ధి)యేర్పడునప్పుడు భౌతిక శరీరమొకటి ఉన్నట్లు యోచనకు రాదు, ఆసనాభ్యాసమునందు ఉత్తీర్ణుడవయినప్పుడు (ఆసన శుద్ధి యేర్పడినప్పుడు) శీతోష్ణములు, సుఖ దుఃఖములు, మానాభిమానములు మొదలుగా గల ద్వంద్వ స్వభావముగల విషయములు మనస్సును కలవర పెట్టజాలవు. అందు వలననే స్థిరాసనమున సాధన కొనసాగించవలయును అని సాధకులకు సూచన. ఇది సాధనకు ముఖ్య విషయము. ఆసనమున కూర్చొనుటకు ముందు కాఫీ గాని టీ కాని తీసుకొని కూర్చొనవలయును.

♦ప్రతి దినము బ్రహ్మ ముహూర్తమున ఉదయము 4 గంటలకు నిదురనుండి లెమ్ము. ఈ సమయము ఆధ్యాత్మికాపేక్షకులు తమ మనస్సునేకాగ్రము చేయుటకు మిక్కిలి అనువైన కాలము. ఆ సమయమున మనస్సు



మిక్కిలి శాంతముగను, నిర్మలముగను, అలసట తీరినదియునై యుండును. ఐహిక సంస్కారములేవియును లేనిదియై, ఏమియును వ్రాయని తెల్లని కాగితము వలె నిష్కళంకముగ నుండును. యిట్టి స్థితి యందు మనస్సును మన యిచ్చ వచ్చినట్లుగ సర్దుబాటు చేసుకొన వచ్చును. ఈ ప్రత్యేక సమయమందు మన చుట్టూ ఆవరించి ఉండు వాయువు మిక్కిలి సత్వగుణ పూరితముగ ఉండును. అట్టి సమయమున సత్వగుణ వాయువును మనము ఆస్వాదించెదము. ఇది మరియొక సమయమున దొరుకదు.

♦ మనసేంద్రియమునకు ఆజ్ఞ చక్రము నిలయము. త్రికుటి యందు యేకాగ్రత నిలిపినచో మానస మతి సులభముగ జయింపబడును.

♦ఏకాగ్రత చేయుటయందేదియో ఒక స్థానమును అనుసరించుము. నీవు హృదయమునందేకాగ్రత కావించుచున్నచో దానిని వీడకుము. అక్కడ నీ గురుదేవుడు ఉండి నీకవసరమైన కార్యక్రమమును తనే నిర్వహించుచుండును. నీవు అక్కడ ఏమి జరుగు చున్నదో గమనించు చుండుము.

♦మహా పురుషులచే బోధింపబడిన మహా వాక్యముగురించి ధ్యానించుట వాటి భావము గురించి ధ్యానించుట మంచిది. మన యోగములో చెప్పబడిన అనేక నామముల గురించి అవగాహన చేసుకొనుటకు ప్రయత్నించుట మంచిది. మన యోగములో చెప్పబడిన మహావాక్యము "మాస్టర్ సి.వి.వి.". దీని అర్ధమును గురించి ఆలోచించి అవగాహన చేసుకొనుట ఉత్తమము. మన యోగములో అనేక రహస్యములు వాక్యములు గా చెప్పబడినవి వాటిని గురించి మననము చేయుట మంచిది.

♦ఏకాగ్రత వలనను, భగవధ్యానము వలనను, నెంబర్ వన్ వలనను హృదయాంతర్భాగమున దాగియున్న దైవత్వమును వికసింపజేసికొనుము. నీ కాలమును, జీవితమును వృధా చేసికొనకుము. భగవత్ సాక్షాత్కారము కొరకు నిత్యము నిరంతరము, క్రమ విధానములో ప్రయత్నింపుము.

సేకరణ సవరణ
జె. నారాయణ మూర్తి

# M.T.A.Letters

## Letter No:4

11-**15** P.M. to 12-00 A.M **కుంభకోణం**

**29-5-1910**

**1**/20/**1** : మీరు రాత్రి పూట పనిచేయుట విషయములో నేను ఏమాత్రము దయ చూపకూడదనే ఆలోచనలో ఉన్నాను. మీఅంతట మీరుగా రాత్రిపూట పనిచేయుటకు వచ్చుట వలన మీరు అనుసరించుట కొరకు హేతుబద్ధముగ అనేక సంపుటలుగా పంపబడిన అపూర్వమైన నూతనమైన విషయములను కరుణతో అందించుట జరుగుచున్నది.

### About Aunt

**2**/20/**2** : ఆలోచనా తరంగములు ఏకరీతిన మెల మెల్లగా అధికమై అపనమ్మకమును ఏర్పరచి సందేహించు స్థితికి చేర్చి మిమ్ములను విశ్వాస హీనులనుగా చేయును గాబట్టి జాగరూకులై ఉండవలయును. ఆమె నాకు వేసిన ప్రశ్నలను నేను అనుసరించలేక పోయానో, లేక అనుసరించగలిగానో కానీ అవి నన్ను బిడియపడునట్లుగా చేసినవి. అవి అమర్యాదకరమైనవిగా ఉండి నాకు అసంతోషమును, ఉత్సాహభంగమును, మానసిక క్షోబను కలిగించి నన్ను అనుకరించి వెక్కిరించి నట్లుగా అయినది.

**3**/21/**1** : ఆమె నాకు వేసిన ప్రశ్న ఏమిటి? ఎందులకు? నాకు వేసిన ప్రశ్న ఏమిటంటే మీరు ఇప్పటివరకు కొనసాగించుచున్న సత్యమైన నూతన నిర్మాణ కారణ సూత్రముల విషయమును బోధనలను విడిచిపెట్టుట గురించి.

**4**/21/**2** : ఏమైనప్పటికీ నేను ఆమె అనుభవరహిత ఆలోచనలను, ఆమెను ఆవిధముగా ఎలాంటి అధికారిక అనుమతి లేని సొంత సూత్రములను ప్రతిపాదించుటకు అంగీకరించను. ఆమె వాటివలన బాధలను పొందుటకు సిద్ధమైనను, సిద్ధము కాకపోయినను, అసంపూర్ణమైన కారణ సూత్రములు ఆమెకు



క్షీణ దశను కలుగజేయును.

**5**/21/**3** : అనుమానము లేదు - ఈ పనిని మనలో ఒక సభ్యుడు స్థూలముగా, మానసికముగా చేయుచున్నాడు. అయినప్పటికీ మీకు సలహా ఇచ్చుచున్నాను. ఆమెకు ఎలాంటి ఎలాంటి అనుమానము సంశయము లేకుండా చేసి, అలాంటి భావములను వ్యతిరేకించి, కఠినమైన సదుత్తరమును చెప్పి సందిగ్ధావస్థ నుండి బయట పడునట్లుగ చేసి నేను చెప్పిన విషయముల మీద విశ్వాస అనురాగములను ఏర్పరచవలసినది.

**6**/22/**1** : ప్రస్తుతము మనము వ్రాయుచున్న భాగమును, ముఖ్యభాగములతో మరియు స్వల్ప భాగములతో కలిపి సిద్ధము చేసి మీరు ఆమెకు అవసరమైన వివరణలతో కూడిన వ్యాఖ్యానములను ఇచ్చి ఆమెను మన బోధనలను సూక్ష్మస్థితులలోను, బాహ్యస్థితులలోను, విస్వసించునట్లుగ చేయవలసినది. ఆ విషయములను ఆమెకు పాలుపంచుకొనగల మనస్సుకలదు. ఆమె మంచి చెడులను, మర్యాద అమర్యాదలను ఊగిసలాడు తత్వముతో గ్రహింపగలదు. ఆలోచనలద్వారా ఉపయోగకరములుగా నిశ్చయించలేని అంశములు, హృదయవిదారక సూత్రములకు తగినంత విలువలనిచ్చి అద్వితీయ నిర్మాణ సూత్రములను క్రమ క్రియా విధానములను అస్పష్ట దృశ్యములుగా కొంత మేర మాత్రమే గ్రహించగలరు. అవి అననుకూల అసత్య ఆలోచనలను కనబరచును.

**7**/23/**1** : ఈ నిర్మాణ సూత్రములను ఇతరులచే అనుసరించునట్లు చేయువలయునన్న మీరు మీ జన్మ ఆవశ్యకతను జ్ఞాపకముంచుకొని నిస్సందేహమును కలిగించు మోతాదులో సమాధానము చెప్పవలసినది.

**8**/23/**2** : ఇలాంటి అమర్యాదకర విషయములను విస్తరించకుండా చేసి నూతన నిర్మాణ సూత్రముల మీద నమ్మకమును కలుగజేయవలయును.

**9**/23/**3** : నేను మీ నిమిత్తము, మీకుటుంబము నిమిత్తము, మీ సాధకుల నిమిత్తము, ఒక వైద్యుని మాదిరిగా మీ పిల్లవానిని చికిత్స చేయుచూ ఒక రక్షకుడిగా కాపాడుచున్నాను. కాబట్టి స్వార్ధపూరిత కారణములకు తావీయక జాగ్రత్త

వహించవలసినది. మీరు ఇంకొకసారి ఆవిధముగా తక్కువగా మాట్లాడినట్లయితే నా దోవన నేను మరుగున ఉండి పోతాను. నేను ఇప్పుడు ఉండి చెప్పుచున్నది నా యజమాని కొరకు మరియు నా ఆత్మీయ స్నేహితుడు సుందరము కొరకు మాత్రమే.

**10/24/1 :** నమ్మకమును సంశయించి అపనమ్మకమును ఉంచుకొనుట వలన పిల్లవానిలో మార్పు తీసుకొని వచ్చు అవకాశము కలుగజేయుటకు బిడియముగ నున్నది. ఈ విధమయిన శక్తి కూడబెట్టుట వలన రెండు జ్ఞాన ఆవరణలు(రెండు పిల్లరులు)పిల్లవానిని బ్రతికించుటకు అవసరమైన ప్రాణమును సిద్ధము చేసి ఉన్నవి. అందు నుండి శ్రేష్టమైనదానిని కోరికమేర గ్రహించుట కానీ, లేక వదిలివేయుట గానీ చేయవచ్చును. కానీ అలాంటి అపనమ్మకములకు అవకాశము ఇవ్వవద్దు. అపనమ్మకపు ఆలోచనలను తక్షణము వదిలివేయ వలసినది.

**11/24/2 :** నిందమోపబడిన వాడుగా అనబడే నిందితులు మీరే ఆమె కాదు. మీరు మీ కుటుంబము కొరకు నిందితులు అయినారు. పిల్లవానిని పని చేయుటకు వీలుగా చేసి అతనిని జీవన చక్ర భ్రమణములో ఉంచి శరీరము అనే బండి నడకకు అంతర్ జ్ఞాన అనుసంధానము చేయు కార్యక్రమములో మీరు నిందితులు అయినారు.

**12/24/3 :** పై విషయములు అన్నియూ నేరము. వెంటనే ఆపివేయండి. అగ్ని కొయ్యను కాల్చుట మొదలు పెట్టినది. ఆ కర్ర కుక్కను బాదుట మొదలు పెట్టినది. అనగా నేరము కర్మ అనే కర్మను కాల్చినది. కాలిన కర్మ శరీరము అనే కుక్కను బాదినది.

**13/25/1 :** వారి గుణగణములు వారిచేత ఇలాంటి పనులను చేయించును. అట్టి సందిగ్ధావస్థ మానవుల కరుణ దయ పొందగలదు. అందువలన మీరు దాని గురించి ఎక్కువగా వ్యాకులత చెందవద్దు. దానిని సవరించవలసినది.

**14/25/2 :** మీరు ఆమెకు తగినవిధముగా బోధ చేసి ఆమెను తిన్నగ ఉండునట్లుగా చేసి, నేను చెప్పినట్లుగా, అనురాగ విశ్వాసములను ఏర్పరచవలసినది.



అందువలన ఆమె ఇలాంటి కనికర రహిత ఆలోచనల పాప పరిహారార్థము బనారస్, హిమాలయములకు వెళ్ళుట గురించి తలచుచున్నది. ఆ విషయమునకు నేను ఒక వైపు పశ్చాత్తాపపడుచున్నాను. ఆమెకు పుట్టుకతో వచ్చిన బుద్ధుల వలన ఆమె స్వంత ఆలోచనలకు నిలుపుదల కలిగినది.

**15/25/3 :** ప్రస్తుత నిర్మాణసూత్రముల వలన ఏర్పడిన బాహ్య చలనములను కలుగజేసెడు శక్తి క్రమముగా తనంత తానుగా ఒక వృక్షము క్షీణించి నట్లుగ క్షీణించును. ఈ మానవ వృక్షమునకుగల లోపలికి చేర్చుకొను(పీల్చుకొను or involving) మరియు బయటికి వికసించు (evolve) నిర్మాణసూత్రముల వలన జరుగు క్రియా విధానమును అంతస్థులుగా గలిగిన సిస్టమ్‌ను మీ వీక్షణముల ద్వారా పరిశీలించి నూతన నిర్మాణ క్రియావిధానమును అమలు పరచ వచ్చును. ఆమె సూత్ర నిబద్ధత కలిగినదైనను ఆ విధముగ అమర్యాదకరముగ ప్రవర్తించుట నాకు ఆశ్చర్యము కలిగినది. ఆమెకు గల బాహ్య అంతర్జ్ఞానములను దృష్టిలో ఉంచుకొని ఆమెకు మరల ఒకసారి బోధన చేసి చూచుట అవివేకము అనుకొనుట నిర్దయా గుణమగును. ఆమెకు చెప్పవలసినది. సుందరము కు గల అంతర్జ్ఞానము వలన అతను ఇక్కడకు వచ్చి పోతూ పనిచేయుచున్నాడు. అతనికి ఏమి అవసరమో గ్రహించ వలసినది. విధేయత మాత్రమే అణిగి ఉన్న కర్మను ప్రేరేపించి రగులునట్లు చేసి ఆ కర్మను కాల్చి వేయగలందులకు మొదలు పెట్టగలదు.

**16/26/1 :** దయతో ఇలాంటి విషయములను వెలుగులోనికి రాకుండా పైన చెప్పినవిషయములను అనుసరించవలసినది.

**17/26/2 :** పైన చెప్పిన విషయములు రహస్యములుగా గ్రహించి ఉపయోగించ వలసినది. పైన చెప్పిన విషయములు ఆంతరంగికము.

M.

## Letter No:5

10-**37** A.M to **కుంభకోణం**

**30-5-1910**

continued portion

క్రితము విషయము కొనసాగించబడుచున్నది

**1**/27/**1** : పిల్ల వాని శీర్ష భాగము ( మెమో యొక్క మొదటి భాగము మెమోరియా) "నిల్" లెవెల్ లోని చైతన్యవంతమైన సత్య జీవ ద్రవ్య రాశి అతి తక్కువగా నిక్షేపము చేయబడినది. ఆ జీవ పదార్ధమును క్రమపరచుటకు అవసరమైన ఆహారమును ఇచ్చినచో జీవన చక్రమును తగిన విధముగా నడిపించుట జరుగును.

**(మెమోరియా యాంబ్రోస్ అనగా పైన చెప్పిన విషయమే)**

T. Principle emergency for nourishment

T. అనగా టర్నింగ్ - మార్పుకొరకు జరుగు ప్రయత్నము.

మార్పు కొరకు జరుగు ప్రయత్నములో చికిత్సవిధానము కొరకు అత్యవసర పరిస్థితి ని ప్రటించి పిల్లవాని మూలమునుండి పుష్టిని ఇచ్చుట

**2**/27/**2** : పిల్లవాని చికిత్స విషయములో ముఖ్యమైన గతి- విధి విధానము సక్రమమైన పద్ధతిలో మీకు ఇవ్వబడినది. ఇంకనూ అవసరమైన ఆవలి ప్రభోదములను నా తరువాయి ప్రయత్నములో

Put signature M.T.A.





## Letter No:6

**31-5-1910**

**1**/28/**1** : సుందరం లాంటి శిష్యుని గురించి నాకు విస్మయం కలుగుచున్నది. ఆయన అడిగే ప్రశ్నలు వాస్తవమైప సహజ అంతర్జ్ఞానమును పదును పెట్టేవిగ ఉన్నవి.

ఆ ప్రశ్నలు - సమాధానములు

యోగ సాధనకు యుక్తముగా గల స్థలముల గురించి - సాధన మొదలగు విషయములకు తోట, వనము, లేక గది వాస్తవముగ యోగ యుక్తమైనవిగా, అనుకూలమైనవిగా ఉండి మనోహరమై పరిమళ సువాసన భరితమై ఉన్న ఉపయోగకరముగ ఉండును. మీరు ఆ రెంటిలో మీ అవకాశమును బట్టి ఏదైనా ఎన్నుకొనవచ్చును.

**2**/28/**2** : నేను మీకు సుదీర్ఘమైన విషయమును ఇవ్వదలచినాను. అందులకు రెండు మూడు గంటల పాటు విశ్రాంతి తీసుకొనుడు. మీ ఉపదేశకుడు **9** పి.యమ్. కు గానీ, **8** పి.యమ్. కు గానీ లేక నా వ్రాత పని కొనసాగు కాలములో గానీ సాధనలో నిమగ్నమై ఉండవలసినది. ఈ విషయములు సాధకులకు సంబంధించినవి కావు. ఉదాహరణలుగా సూచించుటకు ఉపయోగ పడును.

**3**/28/**3** : ఇప్పుడు పిల్లవాని ప్రేగులు కదలికతో మంచిగ పనిచేయుచున్నవి.

**31-5-1910** న ఉన్న రికార్డు మాస్టరుగారి వ్రాత ప్రతిలో లేదు.

# M.T.A.Letters

## Letter No:7

2-10 A.M. కుంభకోణం

**1-6-1910**

**1/29/1 :** ఫ్యూపిల్ సుందరం తన వ్యాపారపు బాధ్యతలతో మునిగి ఉండుట వలన నా వేగవంతమైన వ్రాత పనికి రాలేక పోవుటను మన్నించుచున్నాను. నా వేగవంతమైన పనికి ఆయన గ్రాహ్య శక్తి చాలకున్నది.

**2/29/2 :** ~~ఈ~~యనకు చెందిన ప్రధాన జ్ఞాన నాడులకు అందించిన జ్ఞానమును, దాని వేగముతో కూడిన మార్పులను అందుకొను సామర్థ్యము దాని శాఖలకు లేదు. (ప్రధాన యం.పి.యన్. నాడికి గల సామర్థ్యము దాని శాఖలకు లేదు. అదే విధముగ మిగిలిన శాఖలు). బలహీన పడిన నాడి దాని దౌర్బల్యము (శక్తి చాలని తనము) మన నిర్మాణ సూత్రములను, ప్రధాన నాడి లాగా, శాఖానాడి ధరించి, భరించి మోసుకొని పోలేదు. (తల్లి నాడి సామర్థ్యము పిల్ల నాడికి ఉండదు)ప్రధాన తల్లి నాడిని "కాపిటల్ నర్వ్" అంటాము. భారమైన(పరాయి) విదేశీయ విభాగముల సముదాయముల సమూహమును, వాటిని ప్రసరింపజేయు పరాయి నాడీ సముదాయముల గురించి గతములో నేను ఇవ్వగా మీరు తీసుకున్న లేఖ్యములలో వివరింపబడినది. అయినను దయతో నా సొసైటీ సభ్యులకు, మధ్యవర్తులుగా పనిచేయుచున్న సముదాయమునకు మరల ఇవ్వదలచినాను. అది విదేశీయనాడి అయినప్పటికీ అది అనుసంధానమై ఉన్నందున ~~ఈ~~ క్రింద ఇవ్వబడే అనేక సంపుటములుగా ఉన్న వాటిని వరుసగా తర్కించి ఇచ్చుటకు నా కలము వణకు చున్నది. విశ్వము యొక్క సర్వజనీయ నాడి ఇచ్చు భారమును భరించి కారణ యుక్త విచారణ చేసి ఫల ప్రయోజన, నిష్ఫలత్వ వివరణలతో



నా శిష్యులకు బోధన చేసి వారికి సంపూర్ణ అవగాహన కలిగించి, సర్వ జన హితేచ్ఛ, సర్వులయందు ప్రేమ కలిగించి, వారి ముఖ్య జ్ఞాన కేంద్రమునందు జ్ఞాపకము ఉంచుకొన దగిన విధముగా బోధన కొనసాగించ వలయును. ముఖ్య జ్ఞాన కేంద్రములు ప్రత్యేకముగా ప్రజాపతుల యందు, ప్రభుత్వ నిర్వాహకులయందు నిర్మాణము చేయబడినవి. జ్ఞాన కేంద్రములు కలిగి అధికారము చలాయించెడి వారి అధీనములో బాహ్యముకాని అంతఃకరణ, మనస్సు సంబంధ విషయములు, వారి అధీనములో ఉండుననే ముద్ర వేయబడినది. ఇలాంటి మనస్సు సంబంధ, అంతఃకరణ విషయములు, గురువులు సిద్ధము చేయబడిన ఉత్పాదక ఫలములుగా కనబడుచున్నవి. ఇవే మార్గ దర్శక జీవన నిర్మాణ సూత్రములుగా పరదేశీయులకు తెలియజేయబడినవి. అందువలన వారు వారి అధికార యంత్రాంగముతో ప్రముఖుల మీద ముఖ్యముగా హిందువుల మీద ఔదార్యమును, ఉదారమును చూపుచూ వారి ఆధిక్యమును చాటుకొనుచున్నారు. ఆత్మిక్ కు గల గమన వేగము వలన జ్ఞానముగా విషయమును గ్రహించు స్థితి దానికి గలదు. దాని వలననే జీవితము కలదని హిందువులు విశ్వసిస్తున్నారు. (జీవితమునకు అదియే మూలమని హిందువుల విశ్వాసము) కావున అదే విశ్వాసమూలమును వారి నుండి నేను గ్రహించుచున్నాను. **నా ప్రభువు (Master) శాస్త్రీయమైన, అర్థపూర్ణమైన, స్పష్టత గలిగిన, గణింపతగిన, అతి సూక్ష్మ విషయములను తెలియ జేయవలయుననే ఉద్దేశ్యముతో ఉన్నారు. అలాంటి సత్య విషయములను ప్రపంచమునకు తీసుకొని వచ్చుటకు నేను వాటిని మీరు జ్ఞాపకము ఉంచుకొనునట్లుగ చేసి,** వాటి ఫలములను వ్యావహారికమైన నిర్మాణ సూత్రములుగా ప్రాచుర్యము చేయుటకు నాకు చాల సంతోషముగ నున్నది. అవి మీ మాస్టరుగారికి, మీ మీడియములకు బోధనలుగా ఉండును. అలాంటి వాటికోసము నేను బాధ్యత తీసుకొని ఆ సత్య విషయములను ఫల ప్రదము చేయవలసి ఉన్నది. (పేజీ 32 లో

కొనసాగుచున్నది) ప్రస్తుతము బోధనలు చేయుచున్న విదేశీయ ఉపాధ్యాయుడు లేక యజమాని (మాస్టర్ యం.టి.ఎ.) ధారాళమైన, ఉదారమైన మనస్సుతో ఈ బోధనలను చేయుచున్నట్లుగా భావిస్తూ మనుష్యులకు కావలసిన పోషక నిల్వలను ఆయన పొందుపరచు చున్నాడు. ఆయన విదేశీ యజమానులలో ఒక శాఖ అయి ఉన్నారు. Fundamental nerves (ఒక ప్రధాన నాడీమండల వ్యవస్థ అనగా ' పితుర్ ' లకు అనుసంధానమైన ముఖ్య శాఖలు) మనుష్యులకు కావలసిన తగినన్ని పోషక నిల్వలను అవసర విషయముల కొరకు నిర్మాణ సూత్ర నిబంధనలకు అనుగుణంగా సరఫరా ప్రక్రియను అవలంభించును. అవి వేరే వాటికంటే బాగా మంచివి అయి ఉన్నవి. ఏమైనప్పటికీ నా వద్ద తగినన్ని అర్థమైన, అర్థముకాని, రెండు విధములుగా ఉపకార, అపకారములను ఇచ్చునట్టివిగా ఉన్నందున వాటి సంబంధమును మన అద్వితీయ నిర్మాణ సూత్రములతో ముడి పెట్టను, వాటిని లక్ష్య పెట్టను. అవి పుష్టి లేని ప్రదేశములనుండి వచ్చినవి. (పేజి 33) అవి క్షీణత గలిగినవియై ఉన్నవి. అట్లు కానప్పటికీ వాటిని రెండు ఆత్మసంబంధ ప్రాణములచే ఆ స్థలములనుండి తీసివేయబడును. నేను ఇప్పుడు అత్యున్నతమైన విభాగములతో ఏర్పరచి నిశ్చయించిన రెండు ప్రాణ స్థానముల గురించి ఏర్పాటుచేసిన నిర్మాణ సూత్రములను శ్రద్ధ పెట్టి బుద్ధిపూర్వకముగా పాటించుట వలన వాటిని గ్రహించ వచ్చును. నేను నా భావములను ప్రత్యేక అధికారముతో చెప్పుచున్నాను - విదేశీయ యజమానులుగా ఉన్నవారు నూతన నిర్మాణ సూత్రములను అనుసరించుటకు సిద్ధపడక పోయినచో వారిని వారి స్థలములనుండి తీసి సుదూరములకు నెట్టి వేయబడుదురు. వారు ప్రస్తుతము విశ్వ ఆవరణలో equitorial ప్రవాహ సహాయముతో అన్య దేశములలో నిరుపేదలుగా, యాచకులుగా బస చేసి యున్నారు.

equitorial currents అనగా equi - tori -al



equi- అనగా denoting all

tori- = torus = sylindrical swellings at intravals

అంతరములతో కూడిన వర్తులాకార ఉబ్బులు

equitorial currents = అనగా అంతరములతో కూడిన వర్తులాకార ఉబ్బుల ద్వారా ఒక దానినుండి ఒకదానికి జరుగు ప్రాణ ప్రవాహము బయటి equitorial currents రూపము యొక్క ప్రధాన నాడీ వ్యవస్థను తాకుచూ తమ ద్వారా రూపము యొక్క ప్రధాన నాడికి క్రమముగా ప్రాణమును ఘనీభవింప చేయుచు స్థూలముగా రక్త ప్రవాహమునకు మూలకారణమై వ్యవహరించు చున్నవి.) (పిల్లవాని రూపమును ఒక ఓడగా అన్వయించబడినది.) మీరు గ్రహించ గలరు - ఒడ నీటి మీద తేలుచున్నందు వలన అది తేలనూ వచ్చు, మునగనూ వచ్చు. (పేజి34) అది ఒక విధముగా అపాయములోను, వేరొక విధముగ నిర్భయ స్థితిలోను ఉండవచ్చును. ఈ విధమయిన పోలిక కలిగిన దృష్టాంతములను మానవ ఆత్మ ఆవరణలు స్వీకారము చేసుకొన వచ్చును. ప్రస్తుతము అనుభవించుచున్న నిర్మాణ సూత్రములు అటువంటివి. ఆత్మ యొక్క నిశ్చలతను పోగొట్టు విధానమును వర్ధిల్లచేయునవి అయి ఉన్నవి. అయస్కాంత పరచునవి, యోగ నిద్రను కలుగ జేయునవి, వశీకరణ మైకమును కలుగ జేయునవి. అలాంటివి విశ్వ ప్రాణ సాగరములో నివశించు ప్రాణుల మధ్య తొలగించినచో నా లాగా నిశ్చలత కలిగి దుష్కర, దుర్భర ప్రతిబంధకములనుండి (ఉప) శమనమును పొందగలవు. అలాంటి దాశ్యమును కలుగజేసెడి విషయములకు ఇబ్బంది కలుగజేయుట దోషము, అపరాధము, నేరము కానేరదు. ఈ తెల్లటి ఆత్మావరణ కలిగినవి విషయ నిరతులై అవివేకమును ప్రకాశింపచేయు సుదూర విదేశీయ ఆత్మావరణము, కనికరము, సహానుభవము, ఇతరుల దుఃఖములలో పాలుపంచుకొనుట అను విషయము ద్వారా తమ రాబడిని వ్యాపింపజేసి తమ ఏలుబడిని వ్యాపింపచేసుకొనుచున్నవి. అవి ఇప్పటికినీ స్వతంత్రులు

కాక యాచకులు మాత్రమే అయి ఉన్నవి. వారు వృత్తి ధర్మమును, విధిని, విధేయతతో నిర్వహించు ఛాయా మాత్ర నాటకీయాంశములే. ఇతరుల సుఖ, దుఃఖములను తనవిగా పంచుకొను విశ్వజనీయ నాడీ వ్యవస్థ వలన కలుగజేయు, బయటికి కనబరచు నాడుల ద్వారా పొగు గాబడిన రూపావరణలోని ఆధారములను తాకుట వలన రూపావరణలో ప్రధాన నాడీ వ్యవస్థ ఈక్విటోరియల్ గా ప్రాణ ప్రవాహమును ప్రసరింప చేయుచున్న బయటి నాడీ వ్యవస్థను తమ స్వంత వ్యవస్థగా ఊహించుకొనుచున్నవి.

**3/35/1** : మన యజమాని అయిన పరబ్రహ్మము విదేశీయుల అనేక మయిన ప్రదర్శనలతో కూడిన విలువలను గ్రహించుచున్నారు. ఇప్పుడు యోగ్యులయిన మీ ఇద్దరు మీ స్వంత ప్రాణధార ప్రవాహప్రవాహమును అంగీకరించుట నాకు ప్రీతిగా ఉన్నది. అందు నిమిత్తం మీ ఇద్దరకు, మీ తోటి మధ్యవర్తులకు, ఈ ప్రత్యేకమయిన నూతన నిర్మాణ సూత్ర విషయములలో ప్రగాఢ విశ్వాసమును కనబరచుట వలన, మీరు వాడుకచేయవలసిన ప్రత్యేక విభాగములు కొన్ని మీకు రాబోవు కాలములో మార్గదర్శకముగా ఉండు వాటిని గురించి నేను బోధచేసెదను. నేను ధైర్యముగా చెప్పగలను. - మీకు ఇప్పటివరకు గల ఆధ్యాత్మిక సంపద స్థితులను ఆ యా స్థలములనండి ఈ సారి మీరు నన్ను పిలచి నప్పుడు కానీ లేక నేను మిమ్ములను పలకరించినప్పుడు కానీ తీసివేయబడును. మీరు ఈ నూతన నిర్మాణ సూత్రములు మీరు అనుసరించుటకు, ఇతరులచే అనుసరింపజేసి వారిని తృప్తి పరచుటకు మాత్రమే ఉద్దేశింప బడినవి. కానీ ఖాళీ స్థలమునకు పంపుల ద్వారా తొట్లను నింపినట్లుగా నింపుట కుదరదు. ఈ ఉదాహరణ ద్వారా నూతన సూత్రముల ద్వారా ఆ యా తొట్లు అనే స్థలములను క్రమముగా నింపుటకు గల అవకాశమును ఉదహరించుచున్నది. మీ ఇద్దరి యొక్క లోతైన భావులలో లోతైన ఊటను ఇచ్చుఊరు ప్రదేశములు చాల లోతైనవి అయి ఉన్నందున, మీరు సాంప్రదాయకముగా సర్వ జన హితేచ్ఛగల దయాళువులు, లోకోపకారులు



అయినందున, మీ పరిపూర్ణమైన గట్టి పిలుపు (కాలింగ్ బెల్) వలన నాకు కలిగిన దయతో, నేను , నాయజమాని నాకు ఇచ్చిన బోధనలను దయతో వరుసగా వివరించుటకు అవసరమైన బాధ్యతలను స్వీకరించు చున్నాను.

(calling bell = call utter loudly = పరిపూర్ణమైన గట్టి పిలుపు)

**4/36/1** : అక్కడ పిల్లవాడు ఇప్పుడు ఒక మాదిరిగా ఉన్నాడు. పిల్లవాడు మీతో సహజీవనము చేయవలయునన్న పోషక పదార్ధములు అవసరమై ఉన్నాడు. అతని అవసర ఆవరణను (తొట్టి) నేను కొంత మేర నింపి ఉన్నాను. మీ పరిపూర్ణమైన గట్టి పిలుపు వలన నాకు గల దయ, నా తగిన సూచనలమేరకు అతని హృదయము అయ బద్ధముగా శ్వాస తీసుకొనుచున్నది. అతనికి తగినంత పోషక విలువలు కలిగి, ఎలాంటి ఇబ్బందులు పడని విధముగా మన్నించబడినాడు. (పేజి 37) దోమల బెడద ఎక్కువగా ఉన్నందున ఆయన బాధను ఏడుపు ద్వారా తెలియజేయుటకు అతను స్వతంత్రుడే. మీరు మీశిష్యుడు పిల్లవాని విషయములో చికిత్స చేయు రీతి నాకు సంతోషమును కలుగజేసినది. మీరు ఈ విధానము ఎన్నిక చేసిన కాలము చాల ఖండితమై ఒక కేంద్రీకృత విషయ ప్రదర్శనకు మార్గమై ఉన్నది. సుందరము ఈ పై విషయములను వ్రాయుటకు తీసుకొన్న శ్రమ నాకు ఆనందమును కలుగజేసినది. నేను దయతో అతని వ్రాత పనిని ఆపివేయుచున్నాను అని మీ ఇద్దరికి అభినందనలతో తెలియజేయుచున్నాను.

M.T.A.

తరువాయి సంచికలో "లెటర్ నెంబర్ 16"

# మా గురుదేవులు - మాస్టర్ జె.కె.యమ్.

జానపాటి నారాయణమూర్తి

మా గురుదేవులు శ్రీజె.కె.యమ్. గారు ఏ విషయమును అర్ధము చేసుకొనవలయునన్న ఆ విషయమును గురించి ఆలోచించేముందు కనీసం ఒక **“m”** నెంబర్ వన్ చేసి దాని గురించి ధారణ చేయండి అనేవారు. “ఆధ్యాత్మిక ఉన్నతి కలవారు వారి అనుభవముతోనే ఏ విషయమునయినను ఇతరులకు అందిస్తారనియు ఆ విషయమును మనము అర్ధము చేసుకొన వలయుననిన వారు ఏస్థాయిలో ఉండి ఆ విషయమును అవగాహన చేసుకొని వారు మనకు ఆ విషయమును చెప్పుచునారో ఆ స్థాయికి మనము ఎదిగి గాని ఆ స్థాయికి దిగి వచ్చిగాని ఆలోచించిన గాని ఆ విషయము మనకు పూర్తిగా కాదు” అని చెప్పేవారు.

**“Any sayings of the great people are always true. We can’t deny them simply. We must try to understand those things by reaching the level of their saying.”**

**JKM**

## ఉపోద్ఘాతము

మాస్టర్ సి.వి.వి. గారు 1910 నుండి 1922 వరకు భృక్త రహిత తారక రాజయోగమును కుంభకోణమున స్థాపించి నడిపిరి. వారు 752 మంది సాధకమిత్రులను యోగములోచేర్చుకొని వారి, వారి ఆధ్యాత్మిక ఉన్నతిని అనుసరించి ప్రతి సాధకునికి ఆధ్యాత్మిక ఉన్నతిని కలుగచేసిరి.

ఇప్పటివరకు ఆధ్యాత్మిక అనుసరణ లో వచ్చిన అన్ని యోగములు జీవులను జీవన్ముక్తులుగా చేయును. ఆ జీవన్ముక్తులుఆ కల్పము పరిణామక్రమములో అది ఎదిగిన స్ధితిలోని ఉన్నత స్ధానములో ఉండి జన్మ పరంపర లోనికి రాకుండగ ఆ కల్పాంతము వరకు ఉండుట జరుగును. ఆతరువాతి



కల్పములో ఆకల్పము ఇచ్చు ఉన్నతిని పొందుటకు మాత్రమే మరల జన్మపరంపర లోనికి వత్తురు. ప్రతికల్పము నందునూ వారి వారి ఉన్నతి ననుసరించి వారికి తగిన కల్ప నిర్వహణ బాధ్యతను అప్పగించునని ఇప్పటివరకు గల ఆధ్యాత్మిక విషయ సంగ్రహణము వలన తెలియుచున్నది. ఆధ్యాత్మిక ఉన్నతి పొందిన ప్రతిసాధకుడు కల్పాంత మందు అనంత తత్వములో లీనమగుట, మరల కల్ప ఆరంభ మందు మరియొక అనుసరణీయ క్రియాపథము నందు పాలుపంచుకొనుట జరుగునని చెప్పబడుచున్నది.

మాష్టరు సి.వి.వి. గారు అందించిన ఈ నూతన యోగ విషయములలో పై అవగాహనకు భిన్నముగా పరమపదమున శాశ్వత రూపనిర్మాణమును పొందు అవకాశము కలదని దానికి కావలసిన నిర్మాణ సూత్రములను తను అందించ గలనని విశ్వసింపచేసి కుంభకోణ యోగా స్కూలును నడిపిరి. వారి పరంపరగా అదే విధానముతో ఒంగోలునందు 1927 నుండి 1940 వరకు ఒంగోలు మాష్టరుగారు ఈ యోగవిధానమును నడిపిరి. వారి తరువాత క్రమముగా ఒంగోలు యోగా స్కూలు కనుమరుగై వారి శిష్యులు వారు ఉన్న ప్రదేశములలో కొంతమంది శిష్యులతో కలిసి సాధన చేయుచుండెడివారు. అలాంటి చిన్న చిన్న సెంటర్లు కాలక్రమమున కనుమరుగైనవి.

ఒంగోలు మాష్టరుగారు ఉన్నప్పుడే 1939 మార్చి 21న ఒంగోలు మాష్టరుగారి సంకల్పముతో వారి అడుగుజాడలలో నడుచునట్లుగా, పిడుగురాళ్ళలోయోగాస్కూలును స్ధాపించిరి. దానిని నడుపు బాధ్యతను పిడుగురాళ్ళ పంతులుగారిగా ప్రసిద్ధిచెందిన మారెళ్ళ బసవ శేషగిరిరావు గార్కి అప్పచెప్పిరి. ఆవిధముగా పిడుగురాళ్ళ పంతులుగారు ఆ బాధ్యతలను తన కర్తవ్యముగా 1939 నుండి 1960 వరకు నిర్వహించి షుమారు 400మంది సాధక మిత్రులను పిడుగురాళ్ళ యోగాఫ్రండ్స్ సొసైటీలో చేర్పించి వారి ఆధ్యాత్మిక ఉన్నతికొరకు నిరంతరము పాటుపడిరి.

# తొలిపలుకులు

బసవయ్యపంతులు గారి(మాష్టర్ యమ్.బి.యస్) శిష్యులలో పేర్కొనదగిన వారిలో జొన్నలగడ్డ కృష్ణమూర్తి గారు ఒకరు. వీరు నరసరావుపేట వాస్తవ్యులు. వీరి ధర్మపత్ని ఆదిలక్ష్మమ్మ గారు. ఆమెకూడా యోగ సాధకురాలే. వీరు 1948 వ సం॥ డిసెంబరు కాన్ఫరెన్సులో యోగములో చేరిరి. వీరు పంతులుగారికి చేదోడువాదోడుగా ఉండేవారు. పిడుగురాళ్ళ పంతులుగారి శిష్యులలో ఉన్నత స్థితికి చేరినవారిలో ముఖ్యులు సర్వశ్రీ జొన్నలగడ్డ కృష్ణమూర్తి, బృగుబండ రామారావు, దిడుగు చంద్రశేఖర రావు, దిడుగు నారాయణరావు, ఉండేవారు. కొన్ని సమావేశములలో వీరిచేత కోర్సులను లీడ్ చేయించుట జరిగెడిది. పంతులుగారు ప్రతివారి పురోగతి కొరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొనెడివారు. అందువలన ఎవరికి వారికి పంతులుగారి ప్రేమ ఆప్యాయత, శ్రద్ధ తనకే సొంతము అన్నట్లుగా ఉండెడిది. వీరు అందరిలో పంతులుగారి తరువాత ఈ యోగా స్కూలు బాధ్యత తన పైననే ఉంటుంది అనే అభిప్రాయము చాలామందికి ఉండెడిది.

పంతులుగారు ఉండగా తన తరువాత ఈ స్కూలును నడుపు బాధ్యతను గురించి బహిరంగముగా ఎప్పుడూ వెల్లడిచేయలేదు. కానీ కొందరు సాధకులకు ఎవరికివారికి ఇక ముందు నీకు ఎలాంటి సలహా అవసరమైనను నరసరావుపేట వెళ్ళి కృష్ణమూర్తిని అడుగు అని సూచన చేసారు. 1960 ఏప్రియల్ 17న పిడుగురాళ్ళ పంతులుగారు శరీరము వదిలిన తరువాత పంతులుగారి కుటుంబమునకు సన్నిహితము గల పై ప్రముఖులలో కొందరు కాన్ఫరెన్సులను నడిపిరి. ఒక కాన్ఫరెన్సులో చంద్రగిరి రాఘవయ్య గారి మీద వారి కుమారుడు ఆంజనేయులుగారు వారి కుటుంబ విషయముల కారణంగా మిద్దెలో గల పంతులుగారు వాడే డెస్కును ఎత్తి విసురుట వలన రక్తము వచ్చినది. అప్పుడు మదర్ కు కోపము వచ్చి మీరు ఇక్కడకు వచ్చునది ఇందులకా! ఇకనుంచి



రాకండి, అని అన్నారుట. అప్పటినుంచి ఊరిలోని కొందరు మాత్రమే రోజు వారీగా వచ్చి సాధన కొనసాగించుట జరిగినది కానీ, కాన్ఫరెన్సులకు బ్రేకు పడినది. ప్రతి సాధకుడు మదర్ ను వారివారి అనుకూల సమయములలో కలిసి వారికి అవసరమైన సలహాలను పొందుచూ యోగసాధన సాగించుచుండిరి. కానీ ఆ తరువాతి కాన్ఫరెన్సుకు మాత్రము ఇతర చోటులలో జరుగు సమావేశములకు హాజరు అయిరి. ఆవిషయములను తెలుసుకున్న మదర్ జన్నలగడ్డ కృష్ణమూర్తి గారిని పిలిచి ఇకనుంచి నీవు వచ్చి ఇక్కడ కాన్ఫరెన్సులను నిర్వహించు అని చెప్పగా అప్పటి నుండి పిడుగురాళ్ళ యోగా స్కూలు బాధ్యతలను తన కర్తవ్యముగా నిర్వహించిరి. ఆ తరువాత పరిస్థితులు స్థిమితపడి అప్పటినుండి ఇప్పటివరకు ఈ యోగా స్కూలు నిరాటంకముగా నడచుచున్నది. వీరు ఉండటము నరసరావుపేటలో అయినను కాన్ఫరెన్స్ రోజులలో పిడుగురాళ్ళ వచ్చి కోర్సులను నిర్వహించుచు అనేకమందిని మదర్ అనుమతితో యోగములో చేర్పించి వారి గురువుగారి వరవడిలో క్రమశిక్షణకు భంగము లేకుండా యోగా స్కూలును నడిపిరి. ఈ యోగాస్కూలు నందు మాత్రమే మొదలు పెట్టినప్పటి నుండి ఇప్పటివరకు యోగ సాధన నిరాటంకముగా నిర్వహించబడుచున్నది.

జొన్నలగడ్డ కృష్ణమూర్తి గారు మాగురుదేవులు. వారు నన్ను 1976 లో మాష్టరుగారి యోగములో చేర్చుకొనిరి. అప్పటినుండి వారి సహచర్య భాగ్యము కలిగినది. వారిని నేను అర్ధము చేసుకొనిన విధముగా వారిగురించి తెలియచేయుటకు ఉత్సాహముగనున్నది.

వీరి గురించి గతముల కొన్నివిషయములను మాసపత్రికలోను, మాష్టర్ యం.బి.యస్. పుస్తకములోను మాష్టరు యం.బి.స్ గారి శతాబ్ది పుస్తకములోను తెలియచేయుట జరిగినది. ఆ విశేషములు వారు యోగములో చేరకముందు, వారు యోగములో చేరినతరువాత వారికి, వారిగురుదేవులు పిడుగురాళ్ళ పంతులుగారికి గల బాంధవ్య విశేషములను తెలుపుట జరిగినది.

వీరు ఈ యోగములో చాల ఉన్నతమైన స్థితికి చేరిరనుట వారితో కాసేపు మాట్లాడిన సాధకులందరికి తేలికగా అర్ధమగును. అందులకు కారణము వారి సాధన వారికి గల గురుభక్తి. వారు ఎల్లప్పుడూ వారి గురువుగారితో వారికి గల అనుభవములను గుర్తుకు తెచ్చుకునేవారు. పిడుగురాళ్ళ పంతులుగారికి వారిగురువుగారు చెప్పిన సలహాలను ఎప్పుడూ మననము చేసుకునేవారు. ఆసలహాలను వారిగురువుగారు వారికి చెప్పిన విధంగా వారి జీవన విధానమును మలచుకునేవారు. వారు రోజుకు 8గం॥ ల నుండి 10 గం॥ ల పాటు సాధనలో గడిపెడివారు. వారికి బాగా నచ్చిన సాధనానామములలో ముఖ్యమైనది ఒంగోలు మాష్టరుగారు నిర్ణయించిన తెలుగు జనరల్ ప్రాక్టీస్ నామము(పరమాత్మా, పరబ్రహ్మా, తేజోమయ, నా దేహమును, మనస్సును, ఆత్మను తమకు అర్పణము చేయుచున్నాను ........) ఆ ఒక్క నామమును మనసా, వాచా, కర్మణా చేయగలిగిన చాలును అనేవారు. నీవు అర్పణము చేయుచున్నావు, బాగుగనే వున్నది, మరి శ్రీవారు స్వీకరించారా అనే మాట అడిగెడివారు.

పిడుగురాళ్ళ పంతులు గారికి వారి గురువుగారు పిడుగురాళ్ళ యోగాస్కూల్ గురించి చెప్పిన ముఖ్యవిషయము ఈ క్రింది విధముగా ఉన్నది.

**“నాయనా బసవా! నీకు పెద్ద గురుతరమైన బాధ్యత అప్పచెబుతాను. చాల జాగ్రత్తగా ఉండాలి. నీ ఏమరపాటు వల్ల పతన మయ్యావో, ప్రపంచానికి అధోగతే! నీవు యోగా స్కూలు బాధ్యతను చక్కగా నిర్వహించాలి. తొందర పడవద్దు. సాధకులందరను కలుపుకొని పో, తరతమ బేధము లేకుండా అందరిని డెవలప్ చేసుకుంటూ పో. నీకు నా అండ ఎప్పుడూ ఉంటుంది.”**

పైవిషయమును ఎల్లప్పుడూ గుర్తుంచుకొనేవారు. వారికి వారి శిష్యుల యెడ ఎలాంటి బేధ భావము ఉండదు. వారు ఎల్లప్పుడూ ప్రతి శిష్యుని పురోగతి



గురించి మాత్రమే ఆలోచించెడివారు. శిష్యునికి ఇవ్వవలసిన కోర్సును ఇచ్చే ముందు టెష్టు పెట్టుకొని మాత్రమే ఇచ్చెడివారు. టెష్టులో నెగ్గుట శిష్యుని కర్మ ప్రక్షాళన పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. కర్మ ప్రక్షాళనలో అడ్డు తగులుచున్న విషయములను గమనించుట, అవసరమైనపుడు వాటిని ప్రస్తావించి తగిన సూచనలు అందించుట అనే నియమమును పాటించకుండా శిష్యుని డెవలప్ చేయాలి అనే ఆతురత పనికి రాదని వారి గురువుగారు చెప్పిన “తొందర పడవద్దు” అనే నిబంధన వలన తెలియుచున్నది. ఆ విధముగ గాక తొందర పడిన శిష్యులు ఇబ్బందులు పడతారేమో అనే ఆలోచన ఎల్లప్పుడూ ఉంటుంది. ఈ విషయమును తూ.చ.తప్పక పాటించెడి వారు. శిష్యుడు ఒక కోర్సు అయిపోయినది తరువాతి కోర్సు ఇవ్వమని అడిగిన వెంటనే మరియొక కోర్సు చెప్పెడి వారు కారు. మనము అడిగిన తరువాత మనకు ఇంకొక కోర్సు ఇవ్వాలి అనే ఆలోచన వారికి ఇన్ట్యూషన్గా రావాలి, వారు టెష్టు పెట్టుకోవాలి, ఆ టెష్టులో సాధకుడు నెగ్గాలి అప్పుడు అతనికి ఆకోర్సు ఇవ్వటము జరుగుతుంది. కోర్సు విషయమేకాక, ఏదైనా ఒక సలహా అడిగినా “ఇప్పుడేగదా అడిగావు” అని అనేవారు. వారిని అడిగిన తరువాత వారు సలహా చెప్పేవరకు వేచి ఉండవలసినదే. అట్లు కాక మన ఆలోచన ప్రకారం చేస్తే ఎందుకు తొందర పడ్డావు అనేవారు. అప్పటికి మన ప్రకారం కరెక్ట్ అనిపించినా కాలాంతరమున అట్లు చేయుట తప్పు అని చాలా సందర్భములలో ఋజువు అగుట చాలా మంది శిష్యులకు అనుభవమే. గురువును అనుసరించుట చాలా కష్టము. ప్రతి క్షణము మన సిన్సియారిటీ, పంక్చ్యువాలిటీ, ఒబీడియన్స్ లకు పరీక్ష గురుముఖముగా అప్రమేయంగా జరుగుచునే ఉటుంది. గురువుగారి తో మనకు జరిగిన సంభాషణలను నెమరు వేసుకొనిన ఆ విషయము ప్రతి సాధకునకు అర్ధమగును. ఈ విధముగ అర్ధము చేసుకొనుచూ యోగ సాధన చేయుట అసిధారా వ్రతమే యగును.

మిగతా . . . .రాబోవు సంచికలో

# గ్రంథ పరిచయం

## ప్రజ్ఞా వికాసము

## (గురుదేవులు వేటూరి ప్రభాకరశాస్త్రిగారి యోగప్రభ)

ఈ గ్రంథము పూజ్యులు శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి గారి గురించి మూడు భాగాలుగా రాసి ఉన్నారు. మొత్తం **324** పేజీలు కలవు. ఈ పుస్తకము 2010 n ¿Ã¼sÆ2q కుంభకోణములో జరిగిన మాస్టరు C.V.V. యోగ శతాబ్ది ఉత్సవము మరియు **11**వ సహస్ర సాధక సమ్మేళనము సందర్భముగా ప్రచురితము అయినది. ఈ పుస్తకములో పీఠిక అత్యంత హృద్యముగా వున్నది. కవరు పేజీ Symbolతో, వెనుక ప్రభాకరశాస్త్రీగారి స్వహస్తముతో రాసిన కవిత యున్నది. మాస్టరుగారి కలర్ ఫోటో కలదు. అలాగే ప్రభాకరశాస్త్రి గారి చిత్తరువు, వారి యోగ మిత్రుల చిత్తరువులు కలవు.

**ప్రథమ భాగము: 142 పే.** ఈ భాగమందు 7 విభాగములు ఉన్నవి.

1. వాఙ్మయము గురించి వారు చేసిన సేవ-
2. శ్రీవారి యోగ జీవితము . . .డా. P.S.R

ఈ విభాగములో వారు యోగములో చేరిన విధానము కలదు. వారికి **1912-16** మధ్య తీవ్ర వ్యాధి బాధలకు గురియగుట, ఎన్నో వైద్యవిధానములలో ప్రయత్నించుట, దేనివలనను ఆరోగ్యము కుదుట బడుట లేక పోవుట ప్రాణ త్యాగము కొరకు హరిద్వారమునకు పోయి గంగాప్రవాహములో కలియ సంకల్పము - వారికి మద్రాసులో శ్రీ పోతరాజు నరసింహంగారు కలవడమూ వారి ద్వారా మాస్టరు C.V.V.గారి యోగములో చేరటము చాలా హృద్యముగా వర్ణించిరి. ఇదియే వారి యోగప్రవేశముకు మలుపు. తరువాత వారికి టెస్టు తీయుట తరువాత వారి ప్రవేశము, 'గురువునకు సమర్పణ చేసుకొన్నచో చిత్రమైన విధముగ కర్మలు తొలిగిపోగలవు'. ఈ విభాగమంతా సాధకులకు ఎంతో ఉపయుక్తముగా కలదు.

శ్రీవారి నామాక్షరములు సి.వి.వి అనునవియే ఈ యోగమునకు మూలమంత్రము. అది సార్థకముగా ఒక్కసారి యుచ్చరించి కనులు మూసుకొని



లోపల యేమి జరుగుతున్నదో సాక్షిభూతుడై యుండవలయును.

ప్రేమతత్వము: మిత్రులకై తన ప్రాణమర్పించుట కన్న నుత్కృష్ఠ ప్రేమను మానవుడెరుగడు- ఈ సూక్తి ప్రభాకరులవారి ప్రేమతత్వము.

**యోగచికిత్స:** ఇందు శ్రీవారు యోగము ద్వారా అనారోగ్యముతో వచ్చినవారిని తన ప్రేమ తత్వముతో ఆరోగ్యవంతులుగా ఎలా తీర్చిదిద్దిరో వివరించారు.

సుదూరమునుండి తమ బాధలను గూర్చి జాబులు వ్రాయగా శ్రీ శాస్త్రిగారు ఆ జాబులు చూసి ప్రార్థన చేసికొన్న పిమ్మటనవి తొలగుట వారి మాటలలో ఇదియంతయు తమ గురుదేవుల దివ్య ప్రభ అనియు, తాను వాహకుడను మాత్రమే అనియు శ్రీ శాస్త్రిగారు చెప్పెడివారు.

**శాస్త్రిగారి ప్రార్థనాంతర ప్రసంగములు:**

**29-10-1946:**

సృష్టిలో ఇంతవరకు త్రీ డైమెన్షన్సు పని చేయుచున్నవి. సృష్టి, స్థితి, లయ ఇంతవరకు పనిచేయుచున్నవి. దీనితోపాటు ఇంకొకటి 'ఎటర్నిటి' కూడా పని చేయుచున్నది కానీ అది కనబడుటలేదు. దీనినే ఫోర్తు డైమెన్షన్ వర్కు అందురు.

**యోగము- విశ్వచైతన్యము:**

ఇందులో యోగమునకు విశ్వమునకు గల లింకును తెలిపిరి. సృష్టికి మూలము పురుషుడు. అతనిలో ప్రకృతి లీనమైయున్నది. ప్రకృతి - పురుషుడు ఏకమై యున్నారు. అణువుకు అణువుకు మధ్య ఈథర్ ఉన్నది. వ్యక్తికి వ్యక్తికి మధ్య ఈథర్ అడ్డుగా ఉన్నది.

లైఫ్ అంతయు ఒక్కటేనని గుర్తించిన ఈథర్ అడ్డముండుటకు బదులు good conductorగా మారి లైఫ్ అంతయు ఏకము చేయగలదు. ఈథర్ అడ్డముండుటచేతనే మృత్యువు వచ్చుచున్నది. దీనిని అధిగమించి లైఫ్ అంతట ఒక్కటే అని గుర్తించి ఏ వ్యక్తియైనను చూడగల్గిన ప్రపంచము మారును.

**పేజీ: 45- యోగా విషయములు వేటూరి గురుప్రసాద్:**

సృష్టిలో ఇప్పటివరకు సృష్టి- స్థితి- లయ అనునవి మాత్రమే పని చేయుచున్నవి. ఇక ఎటర్నిటీ అనే ఫోర్త్ డైమెన్షన్ వర్కు ఈ యోగము ద్వారా జరుగునని తదుపరి లయ ఉండదని చెప్పిన మాటలు పదేపదే పునశ్చరణ చేసుకోవలసినవి.

సృష్టి మానవ జన్మలో ఎలా జరిగిందో శరీర ధర్మశాస్త్రం చెప్పగలదు కాని సగుణములో ఎట్లు జరుగుచున్నది చెప్పజాలదు. శాస్త్రిగారు ఈ విషయం చాలా చక్కగా వివరించారు. మానవులలో స్త్రీ, పురుష కలయిక సృష్టికి మూలము కానీ ఈ యోగమునందు పరిణామములో ప్రకృతి, పురుషుడు జయించి ట్రిపుల్ అయినదని సి.వి.విగారు చెప్పినారు. వైద్య శాస్త్రమునకు భిన్నముగా చందు జననము జరిపినారు. జీవము (లైఫ్) అంటే ఏమిటి అనే ప్రజ్ఞ శాస్త్రానికి ఇంకా అందలేదు.

"ప్లెంటీ ఆఫ్ ప్రాణా" ను సృష్టిలోకి తెచ్చు ప్రయత్నమే యోగము. ఆ 'ప్రాణ' జీవకోటి కంతకు ఎటర్నటీ కొరకు అని సంకల్పించడం ఈ యోగా విశిష్టత. ఈ తీరుగా ఇంతకు పూర్వము సృష్టిని ఆకళింపు చేసుకొని చెప్పినవారు లేరు. మానవతలో సృష్టి జరుగుతున్నదని తెలుసుగాని అది ఎట్లా జరుగుతుందో ఎవరూ చెప్పలేదు. అది సి.వి.విగారు చెప్పారు.

**పేజీ 48:** పింగళ నుండి యోగము పుట్టినది. ఈ పింగళ మానవ శరీరములో వర్కు చేయడము లేదు. 'ఇడ' మాత్రమే వర్కు చేయుచున్నది. పింగళ వర్కు చేయడమంటే మన వెనుక పార్శ్వము చూడడమన్నమాట. 'ఇడ'లో పింగళ కలియుట కష్టముగ ఉన్నది. ఈ కలియడమునకు Attempt చేయడంలో Death వస్తుంది. దానిని దాటితేగాని ఎటర్నిటీ పొందడముండదు.

'ఇడ', 'పింగళ' రెండు సైడ్స్ సుషుమ్న మధ్యనున్న కాలువను కలిగిన అవయము. వాటి కలయిక జరుగుచున్నది 'పింగళ' అంటే పిన్+కలై. వెన్ను చూచుట. ఆ చూడటమునకు ఒన్ కావాలి.

**పేజీ 51:** MCVV అన్న పేరు అన్నిటికి మంత్రము అని వివరించారు.

**పేజీ 55:** బౌద్ధంలోని ఒక కథను వారు వర్ణించారు. ఒక తల్లి అవసాన దశలో ఉన్న కుమారుణ్ణి బుద్ధుని వద్దకు తీసుకురాగా బుద్ధుడు కష్టాలు లేని వారి ఇంటి నుండి పిడికెడు ఆవాలు తెమ్మనడం, ఆమె తిరిగి వచ్చి అటువంటివారు లేరు అని చెప్పడం, బుద్ధుడు ఆమెకు పరిష్కారం చూపక సర్వం దు:ఖం, సర్వం క్షణికం అని చెప్పి పంపుతాడు. సివివి యోగం దృష్టిలో పరిష్కారం ఉన్నది. ప్రాణా ట్రీట్ ద్వారా బుద్ధుని అవతారంగా ప్రభాకరులు ఎందరికో స్వస్థత చేకూర్చారు.

మిగతా పేజీలలో వారు ట్రీట్‌మెంట్ చేసిన విధానము వర్ణించడమైనది.



మాస్టరు సివివి యోగంలో శరీర నిర్మాణం గూర్చిన జ్ఞానం ఉన్నది. కర్మనివృత్తికి మార్గం ఉన్నది. కనుక Treatmentకు ఏ లిమిట్ లేదు. Pleanty of prana, origin నుండి గ్రహించబడినది గనుక రుగ్మతలు కర్మానుసారమైనా కుదర్చగలదు.

**5 యోగా విషయములు:**

7-4-47 నాటి సాయంత్రము శాస్త్రిగారు ప్రసంగించిన ప్రసంగ పాఠము సింగంరాజు సచ్చిదానందరావుగారు ఇందులో మాస్టరు అంటే ఎవరు? వారి నామమును స్మరించినంతనే ఇంతటి వర్కు జరగడం ఏమిటి చెప్పియున్నారు.

**7. యోగా విషయములు:** 1847 ఆగస్టు 3 - రాసి పంపినవారు శ్రీనివాసాచార్యులు

**పేజీ 74:** యోగ విషయములు 1947 ఆగస్టు 3 సాయంకాలం యోగ మిత్రగోష్ఠిలో శాస్త్రిగారి ఉపన్యాసము -శ్రీనివాసాచార్యులు

శ్రీ మాస్టరుగారు రెండు మూడు రోజులలో ఫిజికల్ విడిచిపెడతారనగా శ్రీవారు (సివివి) పి.ఎన్ గారితో అన్న మాటలు 'మీకెన్నో యోగసాధనాలు, దానికి సంబంధించిన విషయాలు వెల్లడించినాను ఎక్కడా 'గాడ్' అన్న పదాన్ని ఉపయోగించలేదు. ఇక ముందు మీరు ఆ తత్వాన్ని తెలుసుకొనబోతారు.

**పేజీ 77:** సంఖ్యల గురించి 47, 48, 7-4, 4-8-48లో సంపూర్ణ దర్శనం 8, 9, 10, 11లలో శాస్త్రిగారి యోగ ఉపన్యాసములు గలవు. ప్రతివారూ చదువుకొనవలసినవి.

**పేజీ 105: శాస్త్రిగారి లేఖలు- ఉత్తర ప్రత్యుత్తరములు:**

శాస్త్రిగారి శిష్యులకు కల్గిన సందేహాలను, బాధలను శ్రీవారికి రాసి తిరిగి వారు పంపిన లేఖల గుర్చి రాయడం జరిగింది. ఇందులో వర్కింగ్ విధానం, ట్రీట్‌మెంట్ గురించి వివరణ ఉన్నది.

**పేజీ 146:** 'మా అన్నయ్య' అను శీర్షికన శ్రీమతి కాజా శారదాంబగారు (శాస్త్రిగారి సోదరి) వారి అన్నయ్య గురించి రాసి ఇచ్చి యున్నారు. ఇందులో వారితో కలిసి వరంగల్ లో వేయి స్థంబాల మండపము వద్దకు వెళ్లడము, కోతి రావడము, తరువాత గుడి పూజారి తిరస్కరణ, శాస్త్రిగారి కోపము, తరువాత శాస్త్రిగారి

ఆరోగ్యము కుంభకోణము ట్రీట్‌మెంట్ గురించి రాసి ఉన్నారు.

**పేజీ 183: నా ఎరుకలో- డా॥వేటూరి సుందరమూర్తి** వీరు వారి తండ్రిగారయిన శాస్త్రిగారి గురించి రాశారు. ఒక సంఘటన- శాస్త్రిగారి పెద్ద అబ్బాయి చిన్నతనంలో బియ్యపుబస్తాల బండి క్రిందబడి బస్తాలు మీదపడగా అందరూ ఆ పిల్లవాడిని బస్తాల క్రిందనుండి తీసి చూడగా అప్పడం అయి ఉన్నాడు. వెంటనే వాడిని పైకి తీసి శాస్త్రిగారు ట్రీట్ చేయగా మరుసటిరోజు ఉల్లాసంగా ఆడుకుంటూ ఎలాంటి అపాయం లేకుండా ఉండడం జరిగింది. తరువాత టి.ఎన్.రామచందర్- శ్వాస వ్యాధి- వారికి శ్రీవారు వారి ఇంటిలో ఉంచి ట్రీట్ చేసి స్వస్థత చేకూర్చి ఉద్యోగంలోకి వెళ్లునట్లు చేసిరి. అది వారి Pure love working. ఇలాంటివే అనేకమయిన శ్రీవారి శిష్యులు శ్రీ కొత్తరామకోటయ్యగారు, శ్రీ చాగంటి కల్పవల్లిగారు మరికొందరు వారి గురించి వ్రాసిన వ్యాసములు ప్రతి ఒక్కరు చదువుకొనవలయును. శాస్త్రిగారు ఒక పార్శ్వము కవితా, అన్నమాచార్య ప్రాజెక్ట్ తాళపత్ర గ్రంథ సేకరణ, మరియొక పార్శ్వము శ్రీవారి (CVV) వారి యోగ విషయములు, వారి కరుణతో చేసిన Treatments మనకు గోచరమవుతవి. అలాగే స్వాతంత్ర్య పోరాటమున గాంధిగారి ఉద్యమమునకు మాస్టరుగారి జెండా తయారు చేయడము శ్రీ సివివి నామాంకితమైన జండా నెత్తడము జరిగినది.

ఆత్మసాక్షాత్కరహేతువు
ఆపదంబుధి తరణసేతువు
సి.వి.వి. నామాంక కేతువు
జో॥ జయతు॥ జై॥ జై॥

ఇది వారి Independence గుర్తు. వారు మాట్లాడేది దేశానికి కాదు స్వాతంత్ర్యము రావడము Human form కు Independence రావాలి అన్నారు. వీరు బుద్ధుని అవతారము అనుటకు వారి దీనజన ఉద్ధరణ రోగార్తులకు స్వపర భేదము లేక Treatment ద్వారా వారిని ఉద్ధరించడమే గురుతు.

పరిచయ కర్త
అక్కిరాజు అత్యుత రామశర్మ



# ప్రత్యేక సాధన దినములు

పిడుగురాళ్ళ యోగాస్కూల్ లో యోగసాధనకు పాటించు ప్రత్యేక సాధన దినములు సూర్యోదయం సమయములో ఉన్న తిధులను ఆరోజు తిధిగా తీసుకొనుట జరిగినది. ఈ క్రింది రోజులలో ప్రత్యేకముగా అయా కోర్సులను చేయుదుము. ప్రతి రోజా తిధి, వార, నక్షత్ర, రాశి లకు సంబంధించిన నామములను చేయుట జరుగును.

| | | | |
|---|---|---|---|
| First full moon & first new moon courses | chaitram | Sravanam | Margasiram |
| Second F.M &second N.M | vaisakham | Bharapadam | Pushyam |
| Third F.M. & third .M. | Jestam | Aswvayujam | Magham |
| Fourth F.M. & fourth N.M. | Aashadam | Kartheekam | Phalgunam |

01-3-2014 శనివారం న్యూ మూన్ కోర్స్
07-3-2014 శుక్రవారం కృత్తిక నక్షత్రం - అరుంధతి రెగ్యులేషన్స్
16-3-2014 ఆదివారం పౌర్ణమి - 4వ-ఫుల్ మూన్ కోర్స్
21-3-2014 శుక్రవారం
22-3-2013 శనివారం ఈక్వినాక్స్ డే కాన్ఫరెన్స్ - పిడుగురాళ్ళ యోగా స్కూలు పూర్తి అయిన సందర్భమున ప్లాటినం జుబ్లీ ఫంక్షన్ నిమిత్తం రెండు రోజుల కాన్ఫరెన్స్
27-3-2014 గురువారం ధనిష్ట నక్షత్రం
30-3-2014 ఆదివారం అమావాస్య - 4వ-న్యూ మూన్ కోర్స్
03-4-2014 గురువారం కృత్తిక నక్షత్రం - అరుంధతి రెగ్యులేషన్స్
15-4-2014 మంగళవారం పౌర్ణమి - 1వ ఫుల్ మూన్ కోర్స్
24-4-2014 గురువారం ధనిష్ట నక్షత్రం
29-4-2014 మంగళవారం అమావాస్య - 1వ-న్యూ మూన్ కోర్స్
01-5-2014 గురువారం కృత్తిక నక్షత్రం - అరుంధతి రెగ్యులేషన్స్
14-5-2014 బుధవారం పౌర్ణమి - 2వ-ఫుల్ మూన్ కోర్స్
21-5-2014 బుధవారం ధనిష్ట నక్షత్రం
28-5-2014 బుధవారం అమావాస్య - 2వ-న్యూ మూన్ కోర్స్
29,30,31 మే 2014 మే - కాల్ కాన్ఫరెన్స్